


# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 08-12-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 69 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# బ్యాంకులు ప్రభుత్వానికి తోడుగా నిలవాలి

**కోవిడ్ తదనంతర పరిస్థితుల్లో జరిగిన ఎస్ఎల్‌బీసీ సమావేశాల్లో ఇది ప్రత్యేకమైనది**

**కోవిడ్ వ్యాప్తి తర్వాత దేశవ్యాప్తంగా ఇప్పుడిప్పుడే ఆర్థిక పరిస్థితి గాడిలో పడుతోంది**

**ఈ ఆర్థిక సంవత్సరంలో రెండో త్రైమాసికానికి సంబంధించి స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) 8.4 శాతంగా నమోదైంది**

**సీఎం జగన్ అధ్యక్షతన స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం**



తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సీఎం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం 217వ స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్-ఎల్‌బీసీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కోవిడ్ తదనంతర పరిస్థితుల్లో జరిగిన ఎస్ఎల్‌బీసీ సమావేశాల్లో ఇది ప్రత్యేకమైందన్నారు. ఈ సమావేశంలో యూనియన్ బ్యాంక్ సీఈఓతో పాటు, భారత రిజర్వ్ బ్యాంక్ అధికారులు కూడా ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. రాష్ట్ర అవసరాలు ఏమిటి? రాష్ట్రానికి సంబంధించి ఏమేం చేస్తే బాగుంటుందన్న అంశాలపై మీరు అందరూ చొరవ చూపి చర్చించడంతో పాటు, కొన్నింటిపై మాకు తగిన సూచనలు కూడా ఇస్తున్నారని సీఎం జగన్ అన్నారు.

ఇప్పుడు చాలా కీలక పరిస్థితుల్లో ఈ సమావేశం జరుగుతోంది. కోవిడ్ వ్యాప్తి తర్వాత దేశవ్యాప్తంగా ఇప్పుడిప్పుడే ఆర్థిక పరిస్థితి గాడిలో పడుతోంది. ఆర్థిక కార్యకలాపాలు కొంచెం పుంజుకుంటున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో రెండో త్రైమాసికానికి సంబంధించి స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) 8.4 శాతంగా నమోదైంది.

అదే సమయంలో ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలి ఆరునెలల సమయంలో చూస్తే అది 13.7 శాతంగా నమోదైంది. కరోనా థర్డ్‌వేవ్, ఒమిక్రాన్ వేరియెంట్‌పై జరుగుతున్న ప్రచారం వల్ల ఆర్థికస్థితి కాస్త మందగించింది. లేకపోతే ఆర్థిక పరిస్థితి చాలా వేగంగా పుంజుకునేది. ఏదేమైనప్పటికీ కరోనా థర్డ్‌వేవ్ దేశ ఆర్థిక రంగంపై చాలా తక్కువ ప్రభావం చూపాలని మేము ఆశిస్తున్నాం.


ప్రస్తుత పరిస్థితుల్లో రుణ పరిమితి పెంపునకు సంబంధించి గట్టిగా కోరలేము. జాతీయస్థాయిలో ఈ ఏడాది నవంబరు 5వ తేదీ నాటికి జాతీయ బ్యాంకుల రుణాలు రూ.1.12 కోట్ల లక్షల కోట్లకు చేరుకోగా, అవి ఏటా 7.1 శాతం వృద్ధిని సూచిస్తున్నాయి. కాగా, సుస్థిర ఆర్థిక పురోగతిని సాధించేలా, కొనసాగించేలా బ్యాంకులు తగిన వ్యూహరచనతో ముందుకు పోవాల్సి ఉంది.

కోవిడ్ వల్ల ఉత్పన్నమైన పరిస్థితులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఒకవైపు ప్రభుత్వ ఆదాయం పూర్తిగా పడిపోవడం, మరోవైపు ప్రజల కనీస అవసరాలు తీర్చడం కోసం అధికంగా ఖర్చు చేయాల్సి రావడం వల్ల, ప్రభుత్వంపై భారం మరింత పెరిగింది. కోవిడ్ వల్ల ప్రభుత్వ ఆదాయం 2019-20లో

తరువాయి 2లో..

# మారండి.. లేదంటే మార్పులు తప్పవు

## ఎంపీలకు మోదీ వార్నింగ్..!




దిల్లీ: పార్లమెంట్ సమావేశాల్లో భాజపా ఎంపీల గైర్హాజరుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరోసారి అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన పార్టీ పార్లమెంటరీ సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావించిన ప్రధాని.. ఎంపీలకు గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. ఎంపీలు ఇకనైనా తమ ప్రవర్తన మార్చుకోవాలని, లేదంటే మార్పులు తప్పవని మోదీ హెచ్చరించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. "పార్లమెంట్ సమావేశాలకు క్రమం

తరువాయి 2లో..

# జీఎస్టీ పరిహారం కింద ఏపీకి 543 కోట్లు విడుదల


**రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**



న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : జీఎస్టీ నష్టపరిహారం కింద గత నవంబర్ 3న రాష్ట్రాలకు 17 వేల కోట్లు విడుదల చేయగా అందులో ఆంధ్రప్రదేశ్ వాటా కింద 543 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి వెల్లడించారు. రాజ్యసభలో మంగళవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఏప్రిల్ 20 నుంచి మార్చి 21 మధ్య కాలంలో జీఎస్టీ పరిహారం కింద రాష్ట్రలకు విడుదల చేసిన 1,13,464 కోట్ల రూపాయలకు ఇది అదనం అని తెలిపారు. 2017లో జీఎస్టీ చట్టం అమలులోనికి వచ్చినప్పటి నుంచి 2017-18, 2018-19, 2019-20 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ఆయా రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారం కింద చెల్లించాల్సిన మొత్తాలను పూర్తిగా

తరువాయి 2లో..

# శ్రీకాకుళం జిల్లాలో ఒమైక్రాన్ కేసు నిర్ధారణ కాలేదు : డీఎంహెచ్‌వో



శ్రీకాకుళం: జిల్లాలో ఒమైక్రాన్ కేసు నిర్ధారణ కాలేదని డీఎంహెచ్‌వో జగన్నాథం తెలిపారు. ఇటీవల దక్షిణాఫ్రికా నుంచి వచ్చిన సంతబొమ్మాలి మండలం ఉమిలాడ వాసికి కరోనా నిర్ధారించినట్లు వెల్లడించారు. శాంపిల్స్‌ను జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షలకు పంపించామని డీఎంహెచ్‌వో తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం బాధితుడిని రిమ్స్‌లో వైద్యుల పర్యవేక్షలో ఉంచామన్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవము



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మనకు స్వాతంత్ర్యము సిద్ధించినప్పటి నుండి నేటి వరకు సాయుధ దళాలు దేశంలోపల మరియు దేశం వెలుపల ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని వీరోచితమైన సేవలు అందిస్తూ దేశ రక్షణకు ఎంతగానో శ్రమిస్తున్నాయి. 07 డిశంబర్2021 మంగళవారము నాడు జిల్లా కలక్టరు గారి ఛాంబర్ లో సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని నిర్వహించడము జరిగినది. శ్రీయుత జిల్లా కలక్టరు డాక్టర్.ఎ.మల్లికార్జున వారు తమరి మొదటి విరాళము ఇచ్చి ప్రారంభించినారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ సైనిక దళాలు మొక్కవోని దీక్షతో చూపిస్తున్న దేశ భక్తి, సాహసము, త్యాగాల పట్ల దేశం గర్విస్తుందన్నారు. పాకిస్తాన్, చైనా, కార్గిల్, బొంబాయి తాజ్ హొటల్

తరువాయి 2లో..







# అయ్యప్ప మండల దీక్ష కు అన్న వితరణ అభినందనీయం

**- శోభాయమానంగా హరిహర పుత్రుడికి 'అన్నాభిషేకం'**

**- ముగింపు ఉత్సవంలో స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వర్లు (జీవి)**





అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : అన్నదాన ప్రభువైనా అయ్యప్ప స్వామి ప్రీతి పాత్రమైన మండలదీక్షలో అన్నదానం చేయడం మహా భాగ్యమని ప్రముఖ ఆడిటర్, స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వర్లు (జీవి) అన్నారు. దొండపర్తి వైర్లెస్ కాలనీలో ఉన్న కోదండరామస్వామి ఆలయంలో మండల కాల అన్నప్రసాద వితరణ ముగింపు కార్యక్రమానికి మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. మండల కాల అన్న వితరణ ముగింపు ఉత్సవం సందర్భంగా హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి శోభాయమానంగా అన్నాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీ హరిహరాత్మజ అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మండలదీక్ష సమయాన మాల ధారణ చేసే భక్తులకు ప్రతి ఏటా అన్న వితరణ చేయడం అభినందనీయమన్నారు.

ఇక్కడే స్వామి భక్తులు దేదీప్య మానంగా అయ్యప్ప ఆరాదిస్తూ ప్రత్యేక పూజలతో పాటు సేవా కార్యక్రమాలు చేయడం ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి ట్రస్ట్ వ్యవస్థాపకులు కడగల శ్రీనివాస్, ట్రస్ట్ అధ్యక్షుడు, కే. రమణమూర్తి, కార్యదర్శి ఎస్ శ్రీనివాస రావు, ఉపాధ్యక్షుడు కే కోటేశ్వరరావు, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఆలయ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, స్వాములు గణేష్, రమేష్, అప్పారావు పాల్గొన్నారు.

## నేడు జరిగే మహాధర్నా ను జయప్రదం చేయాలి




గాజువాక (విజయభాను న్యూస్) : డిసెంబర్ 8వ తేదీన జరిగే మహాధర్నా జయప్రదం చేయమని ఉక్కు అఖిల పక్ష నాయకులు పిలుపు నిచ్చారు. మంగళవారం ఎఫ్ ఎం డి లో జరిగిన సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ, విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు, న్యూ ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద బహిరంగ సమావేశం, విశాఖ బీచ్ లో భారీ ఎత్తున సమావేశం, మహిళల చేత భారీ ర్యాలీ, వంటా-వార్పు , రాజ్యసభ సభ్యులు విజయ్ సాయిరెడ్డి ర్యాలీ, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బహిరంగ సమావేశం, విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ నిర్వాసితుల ర్యాలీ, ఉక్కు నిర్వాసితుల ఐక్యవేదిక కాంట్రాక్ట్ లేబర్స్ ఆధ్వర్యంలో జాతీయ ప్రజా ఉద్యమాల వేదిక ప్రతినిధి మేధాపాట్కర్ బహిరంగ సభ , కేంద్ర కమిటీ ల కు వ్యతిరేకంగా స్టీల్ ప్లాంట్ అన్ని గేట్లు దిగ్బంధం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందన కనబడుటలేదు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో రైతులకు వ్యతిరేకంగా రూపొందించిన చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం జరిగింది అదే విధంగా స్టీల్ ప్లాంట్ వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ రంగంలోనే నడపటానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తూ 8వ తారీకు 300 రోజులు అవుతున్న సందర్భంగా పాత గాజువాక వద్ద ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గం: వరకు మహా ధర్నా ను నిర్వహించడం జరుగుతుంది. కావున ఉక్కు కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు పరిసర ప్రాంత ప్రజనీకం ధర్నాను జయప్రదం చేయవలసిందిగా అఖిలపక్ష నాయకులు కోరారు. ఈ సమావేశం లో ఎఫ్ ఎం డి అఖిలపక్ష నాయకులు సిహెచ్ వెంకట్రావు, బోట్ట అప్పలస్వామి, ఐ.శ్రీనివాసు బలిరెడ్డి సత్య నారాయణ, అల్లూరి సీతారామరాజు, పి జి కే రాజు, పాల రమణ, గుడివాడ జి కే సూర్యనారాయణ,పి రవి, ఎస్ఎండి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణానికి కళ్ళెం



మధురవాడ (విజయభాను న్యూస్) : ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలపై విశాఖ రూరల్ రెవిన్యూ అధికారులు స్పీడ్ పెంచారు, జోన్ 2 పరిది మదురవాడ 5 వ వార్డు గణేష్ నగర్ కాలనీలో ఉన్న సర్వే నెంబరు 31/3 జిరాయితీ పేరుతో ప్రభుత్వ స్థలంలో మూడంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నారని సమాచారం అందుకున్న విశాఖ రూరల్ తాసిల్దార్ రామారావు సిబ్బందితో కలిసి మంగళవారం నిర్మాణాన్ని పరిశీలించారు.

భవనం నిర్మిస్తున్న యాజమానిని పిలిచి అతని వద్ద ఉన్న ఆధారాలను తక్షణమే అందజేయమని వాటిని పరిశీలించే వరకు భవన నిర్మాణ పనులు నిలిపి వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సత్యనారాయణ, ఆర్.ఐ. గ్లోరీ, విఆర్ఓ అప్పారావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకి ఇరువైపులా ఉన్న పనికిరాని వాహనాలను తొలగించండి

*- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ*



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలో దీర్ఘకాలికంగా రోడ్లకు రెండు వైపులా, వీధి సందులలోనూ వాడుకలో లేని వాహనాలను తొలగించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మంగళవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్ 41వ వార్డు పరిధిలోని సుబ్బలక్ష్మి నగర్, రైల్వే స్టేడియం రోడ్డు, శ్రీ కన్య థియేటర్ ప్రధాన రహదారి, చావులమదుం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రోడ్ల పక్కన వీధి సందులలో మరమ్మతులకు గురైన, వాడుకలో లేని వాహనాలను వాటి యజమానులు దీర్ఘకాలంగా విడిచిపెట్టి ఉన్నందున వాటికింద వ్యర్థాలు పేరుకుపోయి ఉన్నాయని ఆయా వాహన యజమానిచే ఆ వాహనాలను తొలగించాలని, ద్రోణంరాజు అపార్ట్మెంట్ వద్ద, సుబ్బలక్ష్మి కళ్యాణ మండపం వద్ద భవన నిర్మాణ వ్యర్థాలు ఉన్నాయని, వాటిని వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్మికుల ముఖ ఛాయ బయోమెట్రిక్ హాజరును పరిశీలించి, చేతి వేలుతో వేసే బయోమెట్రిక్ హాజరు వ్యత్యాశాన్ని పరిశీలించారు. సుబ్బలక్ష్మి కళ్యాణ మండపం ప్రాంతంలో భూగర్భ డ్రైనేజీ కొరకు తీసిన గొయ్యిలను పూడ్చలేదని, మెయిన్ రోడ్డులో ఉన్న గోతులను వెంటనే పూడ్చివేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శ్రీ కన్య థియేటర్ ప్రధాన రహదారిలో చెఱకు బండ్లు, దుకాణాలు ఉన్నాయని, వాటిని తొలగించాలని పట్టణ ప్రజలకు అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేడియం ఎదురు రోడ్డు, చావులమదుం వద్ద రైల్వే వారిచే అభివృద్ధి చేయబడిన పార్కు, రోడ్ మార్జిన్లలోనూ వ్యర్థాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని రైల్వే అధికారులతో మాట్లాడి సంయుక్తంగా వ్యర్థాలు ను తొలగించాలని ఆదేశించారు. నగరంలో ఎక్కడ చూసినా కేబుల్ వైర్లు కట్టలకట్టలగా వేలాడుతున్నాయని, అవసరం లేనిచో వారి యాజమాన్యంతో మాట్లాడి తొలగించాలని, వారు తొలగించని యెడల మనమే వాటిని తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఎ.డి.(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాసరావు, ఎఎంఒహెచ్-2 కిషోర్, పట్టణ ప్రణాళిక అధికారులు, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

## జీఎస్టీ పరిహారం కింద ఏపీకి 543 కోట్లు విడుదల

విడుదల చేయడం జరిగిందని చెప్పారు.

కరోనా మహమ్మారి విజృంభించిన నేపథ్యంలో జీఎస్టీ వసూళ్ళు గణనీయంగా తగ్గాయని మంత్రి అన్నారు. అయితే రాష్ట్రాలకు చెల్లించాల్సిన జీఎస్టీ పరిహారం వాటా పెరిగింది. కానీ ఆ మేరకు చెల్లింపులు చేయడానికి జీఎస్టీ కాంపెన్సేషన్ ఫండ్‌లో చాలినంత నిధులు లేవని అన్నారు. జీఎస్టీ వసూళ్ళలో ఏర్పడిన భారీ లోటు, రాష్ట్రాలకు చెల్లించాల్సిన బకాయిలపై జీఎస్టీ కౌన్సిల్‌లో పలుమార్లు జరిపిన చర్చల అనంతరం 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాలలో రాష్ట్రాలకు 1 లక్షా 10 వేల కోట్లు, 1 లక్షా 59 వేల కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. జీఎస్టీ రెవెన్యూలో తరుగుదలను పూడ్చేందుకు కేంద్రం క్రమం తప్పకుండా జీఎస్టీ పరిహారాన్ని రాష్ట్రాలకు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. జీఎస్టీ కంపెన్సేషన్ ఫండ్ నుంచే కాకుండా రుణాల రూపంలో రాష్ట్రాలకు నిధులు విడుదల చేసినప్పటికి కూడా 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాలగాను జీఎస్టీ కాంపెన్సేషన్ కింద కేంద్రం చెల్లించాల్సిన బకాయిలు ఇంకా 51 వేల 798 కోట్ల రూపాయలు ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. జీఎస్టీ అమలులోనికి వచ్చినప్పటి నుంచి అయిదేళ్ళపాటు రాష్ట్ర పన్నుల రాబడిలో ఏర్పడే లోటును ఏటా 14 శాతం వరకు జీఎస్టీ నష్టపరిహారం కింద చెల్లించేలా జీఎస్టీ చట్టంలో పొందుపరచినట్లు ఆయన తెలిపారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవము

దురాక్రమణ సమయములో సైనికుల ధైర్య సాహసాలు, తెగువకు జాతి యావత్తు రుణపడి ఉంటుందన్నారు. దేశ రక్షణలో అసువులు బాసిన వీర జవానులు, వారిపై ఆధారపడిన వారి సంక్షేమము కోసము మరియు మాజీ సైనికులు, వృద్ధ మాజీ సైనికులు, వితంతువుల సంక్షేమము కొరకు పతాక నిధికి విరివిగా విరాళాలు అందించాలని జిల్లా వాసులు, పారిశ్రామిక వేత్తలకు ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ విరాళములకు 10 సెక్షన్ , ఆదాయపు పన్ను చట్టము 1961 ద్వారా ఆదాయపు పన్ను రాయితీ ఉంటుందన్నారు. ఈ సందర్భముగా VETERANS INDIA (AP) PRESIDENT DR.CHANDRASEKHAR 5116/- చెక్కును విరాలముగా కలక్టరు కి అందజేసినారు. ఈ కార్యక్రమములో జిల్లా సైనిక సంక్షేమ పర్యవేక్షకురాలు శ్రీమతి.శైలజ, సీనియర్ సహాయకులు ఆనందరావు, పెదగంట్యాడ, వైజాగ్ ఫెడరేషన్, నరవ మాజీ సైనిక సంఘ PRESIDENTS పులి అప్పల రెడ్డి, కనకరాజు, వాసు తదితరులు పాల్గొన్నారు. ఈ పతాక దినోత్సవము సందర్భముగా జిల్లా ప్రజలను, వాణిజ్య వ్యాపారస్థులను, విద్యా సంస్థలు, మీ వద్దకు 07-12-2021 న హుండీ డబ్బాల ద్వారా వచ్చే N C C కాడెట్స్ కు భారీగా విరాళాలు ఇవ్వవలసినదిగా కోరినారు. మీరు అందించే విరాళాలు జిల్లా సైనిక సంక్షేమ అధికారి, విశాఖపట్నం వారికి డి.డి. రూపంలోగాని లేదా ఇ.సి.ఎస్. ద్వారా గాని (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సుర్యాబాగ్, అక్కౌంట్ నం. 62078532988, IFSC -- SBIN0020282) అందజేయవలసినదిగా కోరియునారు.

## మారండి.. లేదంటే మార్పులు తప్పవు

తప్పకుండా హాజరవ్వండి. చిన్న పిల్లలకు చెప్పినట్లు ప్రతిసారీ దీని గురించి నేను ఎంపీలకు చెప్పడం బాలేదు. కనీసం పిల్లలు కూడా ఒక విషయాన్ని పదేపదే చెప్పించుకోవాలనుకోరు. ఇకనైనా మారండి. ఒకవేళ మిమ్మల్ని మీరు మార్చుకోకపోతే.. సమయానుగుణ మార్పులు జరుగుతాయి'' అని భాజపా ఎంపీలకు మోదీ వార్నింగ్ ఇచ్చినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. కాగా.. ఎంపీల గైర్హాజరుపై మోదీ గతంలోనూ పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఎంపీలు క్రమశిక్షణ పాటించాలని, అనుచిత వ్యాఖ్యలు చేయకూడదని గతంలో కూడా సూచనలు ఇచ్చారు. భాజపా పార్లమెంటరీ పార్టీ సమావేశం మంగళవారం దిల్లీలోని అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగింది. పార్లమెంట్ కాంప్లెక్స్ కాకుండా మరో చోట ఈ భేటీ జరగడం ఇదే తొలిసారి. సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి మీడియాతో మాట్లాడారు. ఎంపీలు తమ తమ నియోజకవర్గాల్లో క్రీడా పోటీలు నిర్వహించాలని ప్రధాని సూచించినట్లు తెలిపారు. అంతకుముందు సమావేశం ప్రారంభమైన తర్వాత జన జాతీయ దివస్‌ను పురస్కరించుకుని ఎంపీలు మోదీని సన్మానించారు.

## బ్యాంకులు ప్రభుత్వానికి తోడుగా నిలవాలి

రూ.8 వేల కోట్లు, 2020-21లో రూ.14 వేల కోట్లు తగ్గడం, మరోవైపు కోవిడ్ నివారణ, నియంత్రణ కోసం అదనంగా రూ.8 వేల కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చింది. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై దాదాపు రూ.30 వేల కోట్ల భారం పడింది.

అలాంటి పరిస్థితుల్లో బ్యాంకింగ్ రంగం సహకారంతోనే రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితిని గట్టెక్కించగలిగింది. కోవిడ్ సమయంలో కూడా పథకాలను అమలు చేసి సామాన్య ప్రజలను, నిరుపేదలను ఆదుకోగలిగింది. ఒకవేళ ఆ సహకారమే లేకపోతే ఆర్థిక వనరులు సమకూర్చుకోవడం చాలా కష్టమయ్యేది. కోవిడ్ సమయంలో నిరుపేదలను ఆదుకోవడంలో సహకరించినందుకు బ్యాంకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బ్యాంకుల సహకారం వల్లనే గ్రామీణ ఆర్థిక పరిస్థితి కూడా గాడిలో పడింది.

బ్యాంకులు తమ మొత్తం నికర రుణంలో ప్రాధాన్యతా రంగాలకు నిర్దేశించిన దానికి మించి 59.5 శాతం రుణాలు ఇవ్వడం, మరోవైపు రుణాలు-డిపాజిట్ల నిష్పత్తి 136 శాతం ఉండేలా బ్యాంకులు చూపిన చొరవ.. అదే విధంగా కోవిడ్ కష్టకాలంలో రాష్ట్రాన్ని ఆదుకున్నందుకు బ్యాంకింగ్ రంగాన్ని అభినందిస్తున్నాను.

ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి ఆరు నెలల కాలంలోనే బ్యాంకులు చెప్పుకోదగిన స్థాయిలో రుణాలు మంజూరు చేశాయి. బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళిక రూ.2,83,380 కోట్లు కాగా, అందులో మొదటి ఆరు నెలల్లోనే 60.53 శాతం, అంటే ఏకంగా రూ.1,71,520 కోట్ల రుణాలు బ్యాంకులు పంపిణీ చేశాయి. అదే విధంగా ప్రాధాన్యతా రంగాలకు వార్షిక రుణ లక్ష్యం రూ.2,13,560 కోట్లు కాగా, అందులో ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లోనే 47.29 శాతం, అంటే రూ.1,00,990 కోట్లను బ్యాంకులు ప్రాధాన్యతా రంగ రుణాలుగా పంపిణీ చేశాయి.

ఈ సందర్భంగా కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకొస్తున్నాను. వ్యవసాయానికి సంబంధించి స్వల్పకాలిక పంట రుణాలలో బ్యాంకులు వార్షిక రుణ ప్రణాళికలో తొలి ఆరు నెలల్లోనే 51.57 శాతం రుణాలు పంపిణీ చేశాయి. ఇది ప్రోత్సాహకరమైన రీతిలో ఉంది. కాగా, వ్యవసాయ దీర్ఘకాలిక (టర్మ్)) రుణాల్లో వ్యవసాయ మౌలిక వసతులకు సంబ్యధించి వార్షిక రుణ ప్రణాళికలో ఈ ఆరు నెలల్లో 35.33 శాతం, వ్యవసాయ అనుబంధ రంగాల రుణ ప్రణాళికలో 37.31 శాతం మాత్రమే రుణాల్వివడం నిరాశజనకంగా ఉంది. ఈ రెండింటిలో రుణాల మంజూరు పెంచడంపై బ్యాంకులు దృష్టి పెట్టాల్సి ఉంది.

ఇంకా వ్యవసాయ యాంత్రీకరణలో 9.08 శాతం, పాడి రంగానికి 24.29 శాతం, మొక్కలు నాటడం, చెట్టు పెంచడానికి 4.52 శాతం, ఇక ఉద్యాన పంటల సాగు, చేపల పెంపకానికి 14.84 శాతం రుణాలు మాత్రమే వార్షిక రుణ ప్రణాళికలో, తొలి ఆరు నెలల కాలంలో పంపిణీ చేయడం జరిగింది. అంటే ఆయా రంగాలకు నిర్దేశించుకున్న వార్షిక రుణ మొత్తంలో తొలి ఆరు నెలల్లో కేవలం 47.50 శాతం మాత్రమే పంపిణీ చేయడం జరిగింది.

అదే విధంగా బ్యాంకులు నిర్దేశించుకున్న నికర రుణ మొత్తంలో వ్యవసాయ రంగానికి ఇచ్చిన రుణాలు గత ఏడాది (42.50 శాతం) కంటే ఈ ఏడాది (38.48 శాతం) తగ్గాయి. కాబట్టి రెండో దశ కోవిడ్ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని కీలక సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారం దిశగా బ్యాంకులు దృష్టి పెట్టాల్సి ఉంది. అదే విధంగా ఇంకా ఎందరో అర్హులైన రైతులకు ఇంకా 'కిస్సాన్ క్రెడిట్ కార్డు' (కేసీసీ)లు అందాల్సి ఉంది. అందువల్ల గ్రామాల్లో రైతులకు అడుగుడుగునా అండగా ఉంటున్న ఆర్బీకేల స్థాయిలో బ్యాంకులు వెంటనే ఆ కార్డుల జారీ చేపట్టి, అర్హులైన ప్రతి రైతుకు కేసీసీ అందేలా చూడాలి.

అదే విధంగా కౌలు రైతులకు కూడా రుణాలు అందాలి. ఈ-క్రాప్ ఆధారంగా ఈ ప్రక్రియ చేపట్టినట్లు అయితే, రుణాల జాబితాల నుంచి అనర్హులు తొలగిపోతారు. కౌలు రైతులకు కూడా ప్రయోజనం కలుగుతుంది. కాగా, రాష్ట్రంలో ఇంకా దాదాపు 4,240 ఆర్బీకేలలో బ్యాంకింగ్ సేవలు ప్రారంభం కావాల్సి ఉంది ఆ మేరకు కరెస్పాండెంట్లను నియమించాల్సి ఉంది. వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలి.

# జగనన్న పాలనకు రెండేళ్ళు పూర్తి

## సంక్షేమ క్యాలెండర్ అవిష్కరణ



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామ సచివాలయం లో వైస్సార్సీపీ ప్రభుత్వం పాలనకు రెండు సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా రెండు కరపత్రాలు జగనన్న మేనిఫెస్టో 2019, సంక్షేమ క్యాలెండరు 2021-2022 మన స్థానిక శాసన సభ్యులు అన్నంరెడ్డి రాజ్ ఆదేశా లను అనుసరించి ఎంపీటీసీ సభ్యులు బూస అప్పలరాజు, గెడ్డం పుష్ప, వైస్సార్సీపీ కన్వీనర్ కుంద్రపు పెద్దింటి తాతాజీ, పిఎసి యస్ చైర్మన్ బురద రాజు చేతుల మీదగా అవిష్కరీంచారు.ఈ సందర్భంగా బూస అప్పల రాజు మాట్లాడుతూ 'ప్రజలు ఇచ్చిన తీర్పుతో అధికారంలోకి వచ్చిన సీఎం జగనన్న అనుక్షణం ప్రజాశ్రేయస్సు, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పరిపాలన అందిస్తున్నారని' చెప్పారు. జగనన్న నాయకత్వంలో ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందన్న భరోసా ప్రజలకు ఇవ్వగలిగామని. ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లో చెప్పిన ప్రతి మాటను, ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా జగనన్న నాయకత్వంలో మన స్థానికశాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ నెరవేర్చారని తెలియజేశారు. కూంద్రపు తాతాజీ మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం, అభివృద్ధి రెండింటిపై ఏపీ సీఎం వైఎస్ జగన్ ఫోకస్ చేశారని కొనియాడారు. రాష్ట్ర పేదల బాగోగుల కోసం సీఎం అహర్నిశలూ శ్రమిస్తున్నారని, 20 ఏళ్లల్లో సాధించలేని అభివృద్ధిని రెండేళ్లలోనే ఏపీ సీఎం జగన్ చేసి చూపారని తాతాజీ ప్రస్తావించారు. బురద రాజు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ రెండేళ్లలోనే సువర్ణ ఘట్టాన్ని ఆవిష్కరించార,. దీని కృషిచేసిన గ్రామ సచివాలయం వ్యవస్థలో ప్రతి సిబ్బందికి, ప్రతి వాలంటీర్ కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళీధర్ పట్నా యక్, విఆర్వో నాగరాజు, సచివాలయం-2 సెక్రెటరీ నవీన్, సవాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి మండలం అమనాం లో గౌరవసభ, చర్చావేదిక



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భీమిలి మండలం అమనాం గ్రామం లో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలనుసారం భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో గౌరవ సభ , ప్రజా సమస్యల చర్చా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమనాం గ్రామం లో ఇంటింటికీ టీడీపీ నాయకులు తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాన్ని తెలియజేస్తూ కరపత్రాలు పంచి అనంతరం గ్రామం లో గౌరవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కోరాడ రాజబాబు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను ఒటిఎస్ పేరుతో మోసం చేస్తుందనీ, హౌసింగ్ లబ్ధిదారులు ఈ విషయం గుర్తించాలనీ అన్నారు. ఎవరూ కూడా డబ్బులు కట్టవద్దనీ, రాబోయే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయం మిగతా వారు అందరూ తెలుసుకోవాలనీ అన్నారు. రాష్ట్ర కార్యదర్శి,భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూవైకాపా ప్రభుత్వం పాలనలో ఆర్థిక వ్యవస్థ కుదేలై రాష్ట్రం అప్పుల ఊబిలో ఉందనీ తెలిపారు.అంతేకాకుండా ఈ పాలనలో రాష్ట్రంలో మహిళలు కు రక్షణ కరువయిందనీ, మహిళలపై అరాచకాలు పెరిగిపోయాయనీ తెలిపారు. రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు లీలావతి, పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి డి.ఎ.ఎన్ రాజు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పతివాడ రాంబాబు, మాజీ జడ్పీటీసీలు సరగడ అప్పారావు, కసిరెడ్డి దామోదర్, టిడిపి సీనియర్ నాయకులు గొల్లంగి ఆనంద్ బాబు, సన్యాసిరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, పార్లమెంటరీ తెలుగుయువత లోడగల జానకిరామ్, నియోజకవర్గ తెలుగు జానకిరామ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఎస్. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి విజ్ఞప్తి

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ యూనియన్ ప్రెసిడెంట్ మల్లేష్



సమస్యలు వివరిస్తున్న దృశ్యం

కొయ్యూరు (విజయభాను న్యూస్) : హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ స్టేట్ యూనియన్‌తో విశాఖజిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ యూనియన్ ప్రెసిడెంట్ టి.మల్లేష్, ట్రెజరర్ జి.తిరుపతిబాబు విజయవాడ వెళ్లి ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ వాడ్రేపు చినవీరబద్రుడు, డిడి అడ్మిన్ మల్లిఖార్జున్‌రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా టి.మల్లేష్ మాట్లాడుతూ విశాఖజిల్లా పాడేరు ఐటిడిఎ పరిధిలో ప్రతీ పోస్ట్‌మెట్రిక్ హాస్టల్స్‌కు రెగ్యులర్ వర్కర్స్( కుక్-1, కమాటా-1, వాచ్‌మెన్ -1) అవసరం అయిన ప్రిమెట్రిక్ హాస్టల్ యందు వర్కర్స్‌ని నియమించాలన్నారు. పాడేరు ఐటిడిఎ పరిధిలో గల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-1 పోస్టును జిఒ నెంబరు 559 ప్రకారం అదనంగా 6 నుంచి 8 పోస్టులు పెంచి న్యాయం చేయాలని కోరారు. పాడేరు ఐటిడిఎ పరిధిలో 11 ఏజెన్సీ మండలాలకు ఎనిమిది ఏటిడబ్ల్యూఒ పోస్టులు మాత్రమే ఉన్నాయని, మండలానికి ఒక ఏటిడబ్ల్యూఒ ఉండే విధంగా మరో మూడు ఏటిడబ్ల్యూఒ పోస్టులను మంజూరు చేయాలని కోరారు. ప్రతీ ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ డబ్ల్యుహెచ్ఒను శాంక్షన్ చేయాలని కోరారు. ప్రతీ ప్రీమెట్రిక్, పోస్ట్‌మెట్రిక్ హాస్టల్‌లో హెల్త్ వాలంటీర్‌ను నియమించాలన్నారు. హాస్టల్ మెయింటెనెన్స్ కొరకు నెలకు రూ.5వేలు మంజూరు చేయాలని కోరారు. ప్రతీ రెండు సంవత్సరాలకు డెట్ చార్జీలు ధరలకు అనుగుణంగా పెంచాలన్నారు. ప్రతీ సంవత్సరం హాస్టల్ ప్రారంభం సమయంలో అప్పటి ధరలకు అనుగుణంగా మెనూలో మార్పులకు ఐటిడిఎ పిఒవారికి, డిడిటిడబ్ల్యూ వారికి అధికారం కల్పించాలని కోరారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌కి ట్రాన్స్‌ఫర్స్ జరిగి సుమారుగా ఏడు సంవత్సరాలు అయిందని, కావున హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ యొక్క ట్రాన్స్‌ఫర్ కొరకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మైదాన ప్రాంత మండలాలలో ఎస్టీ హాస్టల్స్, ఎస్టీ స్టూడెంట్స్ గవర్నమెంట్ వెల్ఫేర్ యాక్టివిటీస్‌కు సంబంధించి రెవెన్యూ డివిజన్స్ ప్రాతిపదికన నర్సీపట్నం, అనకాపల్లి యందు రెండు ఏటిడబ్ల్యూఓ పోస్టులను మంజూరు చేయాలని కోరారు. మైదాన ప్రాంతంలో ప్రిమెట్రిక్ ఆశ్రహ స్కూల్స్, హాస్టల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించారని మల్లేష్ తెలిపారు.

# ఆర్.కంతారంలో నీటి కొళాయి ఆపరేటర్ ఎన్నికలో వివాదం

## - లాటరీ పద్దతిలో పాడి లోవరాజు ఎంపిక - సర్దుమణిగిన వివాదం



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం ఆర్.కంతారం గ్రామంలో నీటి కొళాయి ఆపరేటివ్ విధానం చోటుచేసుకుంది. దీంతో లాటరీ పద్దతిలో పాడి లోవరాజును పెద్దల సమక్షంలో ఎంపిక చేయడం జరిగింది. తద్వారా నీటి కొళాయి వివాదం సద్దుమణిగింది. ఈ సమస్య పరిష్కారం కొరకు మంప ఎస్సై లోకేష్‌కుమార్, సర్పంచ్ వెంకటలక్ష్మి, వైస్ సర్పంచ్ జన్ని నాగేంద్ర, కార్యదర్శి రామ గోవిందు, గ్రామ పెద్దలు కొండపల్లి దేవుడు బూరుగు కుశల, మహిళా పోలీస్, కంతారం ప్రజలు సమక్షంలో లాటరీ పద్దతి ద్వారా లోవరాజును ఎంపిక చేయడం జరిగింది. దీంతో గొడవ సర్దుమనిగింది.

# ఉద్యమాన్ని రాష్ట్రస్థాయి వరకు తీవ్రతరం చేస్తాము

## ఏపి జెఏసీ అమరావతి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయి వరకు తీవ్రతరం చేస్తామని అమరావతి జేఏసీ మరో మారు స్పష్టం చేసింది. మంగళవారం విశాఖలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడుసార్లు మీటింగ్‌లు పెట్టారు కానీ చర్చలు జరుపలేదన్నారు. తిరుపతి లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పీఆర్‌సీ పై హామీ ఇవ్వడం సంతోషమన్నారు. 71 డిమాండ్ లు ఇస్తే వీటిపై క్లారిటీ ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి ప్రకటన కంటే ముందే కార్యాచరణ ప్రకటించామన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రెండోస్థాయి ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. దాచుకున్న డబ్బులు అడిగితే కూడా ఇవ్వడం లేదని, కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు సంబంధించి 71 డిమాండ్లలో సీఎం ఒక్క పీఆర్సీపైనే స్పందించారని, మిగిలిన డిమాండ్ల సంగతేంటని బండి శ్రీనివాసరావు ప్రశ్నించారు. పీఆర్సీ నివేదికను ప్రభుత్వం ఎందుకు దాచిపెడుతోందని నిలదీశారు. అంతర్గత సమావేశంలో మాట్లాడిన తన వ్యాఖ్యలను కొన్ని ఛానెల్స్ వక్రీకరించారన్నారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని లేకుంటే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని శ్రీనివాసరావు ప్రకటించారు.ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా ఎన్జీవో అధ్యక్షుడు కె.ఈశ్వరరావు, కార్యదర్శి రమేష్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్ష్యుడు పరమేశ్వరరావు, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవయే మాధవ సేవ : ఎస్ఐ సురేష్

## 80 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ





సబ్బవరం (విజయభాను న్యూస్) : మండల కేంద్రంలో మదర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆవరణలో 80 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక ఎస్ఐ సురేష్, ఎంపీడీఓ రమేష్ నాయుడు,స్టేట్ బ్యాంకు మేనేజర్ పాల్గొన్నారు స్వయంపాకాల వెంకట నారాయణ ఆర్థిక సహాయంతో తన కుమారుడు విశ్వదీప్ నాల్గవ వర్ధంతి సందర్భంగా 80 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ వర్ధంతి సభలో విశ్వదీప్ ఆత్మకు శాంతి చేకూరాలని ఒక నిమిషం మౌనం పాటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ సేవయే చేసినట్లయితే మాధవునకు సేవ చేసినట్లేనని అన్నారు పేదవారికి సేవ చేయడమే కంకణంగా కట్టుకున్నా మదర్ ట్రస్ట్ ను మెచ్చుకొన్నారు ఎంపీడీవో రమేష్ నాయుడు మాట్లాడుతూ మదర్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు ట్రస్ట్ చేస్తున్న సేవలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు విశ్వదీప్ తండ్రి వెంకట నారాయణ మాట్లాడుతూ తన కుమారుడు విశ్వదీప్ ని దుర్మార్గులు 4 సంవత్సరాల కింద హత్య చేశారన్నారు అప్పటి నుండి తన కుమారుని ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తున్నారు. బ్రాహ్మణ హత్య, గోహత్య మహా పాపం అని అన్నారు ఆ భగవంతుడు వారిని ఊరికినే వొదిలి పెట్ట డని విలపించారు నాలుగు సంవత్సరాలు అయిన నా కుమారుని మరణం తట్టు కోలేకపోతు న్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు,ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ బాటలో ఉద్యోగ, ఉపాధ్యాయులు



నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు

గొలుగొండ (విజయభాను న్యూస్) : ఏపిజెఎసి, ఏపిజెఎసి అమరావతి ఐక్యవేదిక పిలుపుమేరకు గొలుగొండ మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మంగళవారం నుండి నల్లరిబ్బన్లతో విధులకు హాజరయ్యారు. జెఎసి పిలుపు మేరకు ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెందిన 71 సమస్యల సాధనకు ఈ ఐక్య ఉద్యమానికి పిలుపునిచ్చారు. పిఆర్‌సి, డిఎ బకాయిల చెల్లింపు, సిపిఎస్ రద్దు తదితర సమస్యల సాధనకు ఉద్యోగులు, ఉపాధ్యాయులందరూ నల్లరిబ్బన్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.ప్రకాశరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విషయంలో చాలా ఉదాశినంగా వ్యవహరిస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడు రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని, కానీ నేటి వరకూ సిపిఎస్ రద్దు చేయలేదని, పిఆర్‌సి అమలు చేయలేదన్నారు. డిఎ బకాయిలు విడుదల చేయలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల అధ్యక్షులు సిహెచ్.నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శి టి.బ్రహ్మం పాల్గొన్నారు.

# నల్ల రిబ్బన్‌లతో ఉపాధ్యాయులు నిరసన



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : సీపీఎస్ రద్దు , పిఆర్‌సి అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న డిఎ తక్షణం విడుదల చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలో ఆవరాజం పాఠశాల ఆవరణంలో భోజన విరామం సమయంలో యుటిఎఫ్ అధ్యక్షా, ప్రధాన కార్యదర్శిలు నిడదవోలు శ్రీనివాసరాజు, సబ్బారపు నూకరాజు ఆధ్వర్యంలో ఉద్యోగ , ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని నల్ల రిబ్బన్ ధరించి ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి సబ్బారపు నూకరాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్దికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బి ప్రేమానందం, పి.విజయదుర్గ, నీరజ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### వణికిస్తున్న ఒమిక్రాన్

కోవిడ్ కొత్త రకం 'ఒమిక్రాన్' ప్రపంచ దేశాలను ఠారెత్తిస్తోంది. రెండేళ్ల క్రితం బయల్పడిన కోవిడ్-19 అతలాకుతలం చేయగా రెండవ ఉధృతిలో డెల్టా వేరియంట్ సృష్టించిన విలయం అంతా ఇంతా కాదు. ఆ ఉపద్రవం నుండి ప్రపంచం పూర్తిగా కోలుకోకమునుపే దక్షిణాఫ్రికాలో కొత్తగా కనుగొన్న బి.1.1.529 (ఒమిక్రాన్)తో కలకలం రేగింది. అసాధారణ మ్యుటేషన్ల కలయికగా ఒమిక్రాన్‌ను వైద్య పరిశోధకులు పేర్కొనడమే కాకుండా డెల్టా వేరియంట్ కంటే అత్యంత ప్రమాదకారి అని ప్రాథమికంగా నిర్ధారించారు. దక్షిణాఫ్రికాలో గుర్తించిన ఒమిక్రాన్ స్వల్ప సమయంలోనే ఐరోపా దేశాలకు వ్యాపించింది. జర్మనీ, బ్రిటన్, ఇజ్రాయెల్, బాట్స్‌వానా, హాంకాంగ్, ఆస్ట్రేలియాలలో ఒమిక్రాన్ కేసులు బయట పడ్డాయి. అప్రమత్తమైన ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒమిక్రాన్‌ను ఆందోళనకర వేరియంట్‌గా ప్రకటించి అంతర్జాతీయ ప్రయాణాలపైన కఠిన ఆంక్షలు విధించాలని, వైరస్ కట్టడి చర్యలు చేపట్టాలని, వ్యాక్సినేషన్‌ను ముమ్మరం చేయాలని ఆదేశించింది. ఆగేయాసియా దేశాలు మరింత అప్రమత్తంగా ఉండాలని దిశా నిర్దేశం చేసింది. ఆలస్యంగా మేల్కొన్న భారత ప్రభుత్వం యథామామూలుగానే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచనలు చేస్తూ లేఖలు పంపించి చేతులు దులుపుకుంది. అంతర్జాతీయ విమానాల రాకపోకలపై ఇప్పటికైతే అచేతనావస్థలోనే ఉంది. ముంబయిలో ఒమిక్రాన్ కేసు నమోదైందన్న వార్త దేశాన్ని మరింత భయకంపితులను కావించింది.

కోవిడ్ రెండవ దశ ఉధృతికి మోడీ ప్రభుత్వ అలసత్వమే కారణమన్న వాస్తవం ప్రజలకు తెలిసిందే. వైరస్ ఆట ముగిసిందని స్వయాన అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి ప్రకటించి ముందస్తు సన్నద్ధతకు గండి కొట్టారు. సెకండ్ వేవ్ సృష్టించిన విపత్తును తలచుకుంటేనే జనం యావజ్జీవాలు కుంగుతాయి. ఆక్సిజన్ లేమి, వైద్య సదుపాయాల కొరత, అరకొర టీకాలు ప్రజల ప్రాణాలకు భద్రత లేకుండా చేశాయి. ప్రతి రోజూ లక్షల్లో పాజిటివ్ కేసులు, వేలల్లో మరణాలు జనాన్ని వణికించాయి. అనాలోచిత లాక్‌డౌన్లతో లక్షలాది వలస కూలీలు, పేదలు అన్నమో రామచంద్రా అని విలపించారు. కోవిడ్‌తో కుటుంబాలకు కుటుంబాలనే పోగొట్టుకున్న అభాగ్యులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించే విషయంలో కేంద్రం భీష్మించగా సాక్షాత్తు సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ తన ప్రత్యేక నిధులను కాకుండా రాష్ట్రాలు తమకు కేటాయించిన విపత్తు సహాయ నిధి నుండి బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వమంది. ఒక్క పరిహారం విషయంలోనే కాదు. వైద్య సదుపాయాలకు సైతం రాష్ట్రాలకు కేంద్రం నిధులిచ్చింది లేదు. వైరస్ కట్టడి, సహాయ చర్యలు తీసుకోవాలని ఉచిత సలహా ఇచ్చిందంతే. ఇప్పుడు ఒమిక్రాన్ రూపంలో మూడవ ముప్పు పొంచి ఉందంటూ వెలువడుతున్న సంకేతాల నేపథ్యంలో సైతం కేంద్రం ప్రేక్షక పాత్ర వహించడం బాధ్యతా రాహిత్యం.

ఇప్పటికైతే ఒమిక్రాన్ వ్యాప్తి వేగం, అది కలిగించే తీవ్ర ఆరోగ్య లక్షణాలపై పరిశోధనాత్మకంగా నిర్ధారణ కానప్పటికీ గతంలో ఎదురైన పరిణామాల రీత్యా ముందస్తు సన్నద్ధతకు కేంద్ర ప్రభుత్వం వేగంగా కదలాల్సిన అవసరం ఉంది. అటువంటి చిత్తశుద్ధి మోడీ సర్కారులో లోపించింది. పోషకాహారం విషయంలోనూ, ఆకలి సమస్యలోనూ మన దేశం ఎక్కడో అట్టడుగున ఉందని ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ సంస్థలు కుండబద్దలు కొట్టాయి. ప్రజల తలసరి ఆహార వినియోగం ఏడేళ్ల బిజెపి జమానాలో ఏకంగా తొమ్మిది శాతం తగ్గిపోయిందని ఎన్‌ఎస్‌ఎస్ సర్వే బట్టబయలు చేసింది. కరోనా వేరియంట్లను ఎదుర్కోవాలంటే ప్రజల్లో రోగ నిరోధక శక్తి ఉండాలి. కోట్లాది మంది ఆకలితో అలమటిస్తున్న వేళ వారిలో ఇమ్యూనిటీని ఆశించడం వంచన. వ్యాక్సిన్ రెండు డోసులూ తీసుకున్న వారిలో సైతం ఈ ఒమిక్రాన్‌ను నిరోధించే శక్తి ఎంత ఉంటుందనేది ప్రశ్నార్థకమని నిపుణులు అంటున్నారు. ఇక వ్యాక్సిన్‌కు ఇంతవరకూ నోచుకోని వారి పరిస్థితి ఏమిటి? వ్యాక్సినేషన్ మొదలై 11 నెలలు గడిచినా మూడవ వంతు జనానికి పూర్తి స్థాయిలో టీకాలు అందలేదు. ఈ వైఫల్యం ముమ్మాటికీ కేంద్రానిదే. తతిమ్మా రాష్ట్రాలు ఒమిక్రాన్, మూడవ దశపై వేగంగా అప్రమత్తవుతుండగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇంకా సమీక్షలకే పరిమితమైంది. మరి కార్యాచరణ ఎప్పుడు? రెండవ దశ ఎ.పి లో ఎంతగా భయోత్పాతం కలిగించిందో చూశాం. ఒమిక్రాన్ కట్టడిపై రాష్ట్రం యుద్ధ ప్రాతిపదికన అప్రమత్తం కావాలి. నిధులు, వైద్య సహాయ సహకారాలపై కేంద్రాన్ని నిగ్గదీసి నిలదీసి సాధించాలి.

# స్వామీజీని కలిసిన జీవీఎంసీ కమిషనర్



పెందుర్తి (విజయభాను న్యూస్) : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ లక్ష్మీషా మంగళవారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. పీఠం ప్రాంగణంలోని ఇతర దేవతామూర్తుల ఆలయాలను సందర్శించారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి, స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వాములను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. విశాఖ నగర అభివృద్ధికి పాటుపడాలని కమీషనర్ లక్ష్మీషాకు స్వరూపానందేంద్ర స్వామి సూచించారు.

# జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం వేగవంతం చేయండి

## - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకాన్ని వేగవంతం చేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జోనల్ కమిషనర్ల ఆదేశించారు. మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె ఛాంబర్లో జోనల్ కమిషనర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంచే పొందిన ఇళ్ళకు పూర్తి హక్కు దారుని చేయాలనే ఉద్దేశంతో "వన్-టైం" సెటిల్మెంట్ ద్వారా పేదలకు ఇచ్చిన ఇళ్లను తీసుకున్నవారికి పూర్తి హక్కు దారిని చేయాలనే ఉద్దేశంతో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, పథకం యొక్క ఆవశ్యకత గూర్చి, ప్రజలకు కలిగే ప్రయోజనాలు, ఇంటి పై పూర్తి హక్కు, ఒక్క రూపాయి తోనే సచివాలయంలో రిజిస్ట్రేషన్ వంటి వివరాలను ప్రజలకు జోనల్ స్థాయి నుండి సచివాలయ ఉద్యోగుల వరకు అవగాహన కల్పించి ప్రజలను సేకరించాలని ఆదేశించారు. అన్ని వార్డులలో ఆయా వార్డుల శాసనసభ్యులు, కార్పొరేటర్లుతో అధికారులు సమయం చేసుకుని ఈ పథకాన్ని పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఉన్న అపోహలను తొలగించాలని ఆదేశించారు.

# ఉద్యోగులు సమస్యలు ప్రభుత్వం దృష్టికి

## జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం : ఉద్యోగులు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వివిధ ఉద్యోగ సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ సంఘాల నుండి వారి సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలు ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. అన్ని సంఘాలు, ఆయా శాఖల ఉద్యోగులు సమస్యలు తెలియజేయాలన్నారు. కోవిడ్ నుండి ఇప్పుడిడే కోలుకుంటున్నామని, దానిని గమనించాలని చెప్పారు. కోవిడ్ పూర్తిగా పోలేదని, ఇంకా కోవిడ్ ఉందన్నారు. జిల్లాలో పని చేస్తున్న ఉద్యోగులు తమ ఇమేజ్ ను కాపాడుకోవాలన్నారు. ఆయా ఉద్యోగ సంఘాలు తమ సమస్యలు తెలియజేస్తే ఆ సమస్యలు ప్రభుత్వానికి తెలియజేస్తామని జిల్లా రెవెన్యూ అధికారి బలివాడ దయానిధి చెప్పారు.

ఎపి ఎన్జీఓ అసోసియేషన్ జెఎసి అధ్యక్షులు సాయిరాం మాట్లాడుతూ పిఆర్సీ, డిఎలు, సిపిఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా చేయాలని, పొరుగు సేవల ఉద్యోగులకు జాబ్ సెక్యూరిటీ, రిట్కెర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్, సరెండర్ లీవు ఎన్ క్యాష్ మెంట్, తదితరమైన సమస్యలు తీర్చాలన్నారు. కోవిడ్ సమయంలో కొంత సమయం ఉద్యోగులుగా చేరి కోవిడ్ సేవలు అందించారని వారికి ఇవ్వాల్సిన పారితోషికం ఇంత వరకు ఇవ్వలేదని తెలిపారు. కారుణ్య నియామకాలు, ఎఎన్ఎంలు సమస్యలు, కొన్ని మండలాల్లో ఉద్యోగులు రాజకీయ నాయకుల వత్తిడికి తీవ్రంగా గురౌతున్నారని సమస్యలు గూర్చి వివరించారు.

ఎపి తహసీల్దార్ అసోసియేషన్ నుండి తహసీల్దార్ శ్రీరాములు మాట్లాడుతూ కోర్టు కేసులు, పౌర సరఫరాలు, తదితరమైస సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తెలియజేసిన కొన్ని సమస్యలపై కలెక్టర్ వివరించారు.

టీచర్ల సంఘం నుండి యుటిఎఫ్ జనరల్ సెక్రటరీ కిషోర్ కుమార్ మాట్లాడుతూ సమగ్రమైన సీనియరిటీ జాబితా ఉండాలని, 2017 నుండి బూస్టర్ స్కీం జిల్లా పరిషత్ నుండి అమలు చేయాలని, పిఎఫ్ స్లిప్పు లు ఆన్ లైన్ చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, మెడికల్ రీ ఎంబార్స్ మెంట్ బిల్లులు జాప్యం లేకుండా చూడాలని, హెచ్ ఆర్ ఎ, మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న జనాభా, పెరుగుతున్న విద్యార్థులు వలన స్కూల్స్ పెంచాలన్నారు.

## కవి సమయం

### మర్రిచెట్టు

ఊడలు నాటే మర్రిచెట్టులా!
ఎంతో ఘన చరిత్రగలది
కాంగ్రెస్‌పార్టీ
మహావృక్షంలా - వృక్షరాజు ఐ ఉంది
ఈ వృక్ష రాజుకు - చాపక్రింద నీరులా చేరి
అనతికాలంలో ప్రాంతీయ పార్టీలుగా వెలసిల్లే
రెండు నాలుకలతో మాట్లాడే నాగుపాములు
వాడి మీద, వీడు
వీడు మీద వాడు చాడీలు చెప్పుకొనే
దీపావళి టపాస్‌కాయలు
ఒక్కొక్క రాష్ట్రానికి
ఒక్కొక్క కళియుగరావణాసుడు గానో!
నరకాసురుడుగానో! తయారై
కాంగ్రెస్ ప్రగతిని - సుస్థిర స్థానాన్ని
భూస్థాపితం చెయ్యాలని చూస్తున్న
చీడపురుగులు
రాష్ట్రాన్ని - రంపపు కోతకోసి
మధ్య తరగతి కుటుంబీకులను
పీడించే - చండాలులు
వీరి మాటలు - చేష్టలు
విన్నా - కన్నా - చెడుగ ప్రవర్తించినా!
ప్రజాభీష్టంపై - భూస్థాపితం తధ్యం
ఈ సంక్షోభానికి కారకులెవ్వరు?
ఆ వెన్నుపోటు దారులెవ్వరు?
ఈ మధ్య తరగతి కుటుంబీకులను
ఆదుకున్న దెవ్వరు?
నువ్వేగదా! మర్రివిత్తువై ఇంతింతై
అంతై మర్రిచెట్టువై
నీ ఊడలు పెకిలించే నరకాసురులను
పధజర్పిన నాడే - నీ స్థానం - సుస్థిరం

...రచయిత
యల్.సిద్ధా

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి : పంచమి రా.2.57; శ్రవణం రా.తె.4.27; వ.ఉ.9.25 ల 10.56.
బుధవారం 08 -12 -2021

a **మేషం** : ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. ఉద్యోగరీత్యా దూర ప్రయాణాలు చేయవలసివస్తుంది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడరు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. గృహ నిర్మాణానికి సంబంధించిన ప్లానుకు ఆమోదం లభిస్తుంది.

b **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. ప్రముఖులతో పరిచయాలు వ్యాపకాలు అధికమవుతాయి. మిత్రులతో కలిసి షాపింగ్ చేస్తారు.

c **మిథునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. బ్యాంకు రుణాలు తీర్చడంతో పాటు కొంత రుణం తీసుకుంటారు. బంధువుల మధ్య సయోధ్య లోపిస్తుంది

d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

e **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు.

f **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

g **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నవ యిలు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

h **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.

i **ధనుస్సు** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

j **మకరం** : ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు.

k **కుంభం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అను కూలిస్తాయి. మీ ఏమరుపాటుతనం, హడావుడి వల్ల వస్తువులు చేజార్చు కుంటారు. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలు దారు లను ఆకట్టు కుంటారు.

L **మీనం** : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంచిది కాదు. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్యరంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. ఇసుక, భవన నిర్మాణ కాంట్రాక్టర్లకు ఆటుపోట్లు తప్పవు.


# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

## సంకీర్తన

రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతివాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్యవంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామచంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రితరక్షణ వల్ల లభించినయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరింపచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవంతుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శనుడు, ఆత్మవంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ-భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమానమైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసిన



వాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.

# ఆర్‌బికే సేవలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## కాశీపట్నం పశువైద్యాధికారి కె.భారత్ కుమార్



అనంతగిరి (విజయభాను న్యూస్) : చిలకలగెడ్డ రైతు భరోసా కేంద్రంలో మంగళవారం రైతు భరోసా చైతన్య యాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ మరియు ఉద్యానశాఖ అధికారులు పాల్గొని రైతులకు ప్రభుత్వం ఆర్‌బికే ల ద్వారా అందచేస్తున్న వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలు, సేవలు, పథకాలు మొదలైన వాటి గురించి వివరించారు. కాశీపట్నం పశువైద్యాధికారి డా.కె.భరత్ కుమార్ పశు సవర్ధక శాఖ చేపడుతున్న పశు నష్టపరిహార పథకం, ఉచిత వ్యాధి నివారణ టీకాలు, నట్టల నివారణ కార్యక్రమాలపై రైతులను చైతన్య పరిచారు. వివిధ రకాల పశువ్యాధులకు మందులు పంపిణీ చేశారు. వ్యవశాయధికారి పావని తమ శాఖ చేపడుతున్న పంట భీమా, రైతు భరోసా వంటివి రైతులు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్బాబు (ఆనిమాల హుస్బెండ్రీ అసిస్టెంట్) అశోక్ కుమార్ (విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్), దొరబాబు(విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్) పాల్గొని రైతు చటాను యాత్రను జయప్రదం చేశారు.

# సచివాలయ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి : ఎండిఒకు వినతి



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం వెన్నలపాలెం సచివాలయం సెక్ర్యటరీ వందనపై చర్యలు తీసుకోవాలాని కోరుతూ మంగళ వారం వెన్నలపాలెం గ్రామానికి చెందిన లోకిరెడ్డి సన్యాశి నాయుడు (అభి), వెన్నలరాజు, గోపి, కనకరాజు, వెన్నల అప్పారావు డాక్టర్, కె.శ్రీను, వెన్నెల తేజ, చుక్క శ్రావణ్ కుమార్ తదితరులు పరవాడ ఎంపిడిఒ హేమ సుందర్ రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెన్నలపాలెం గ్రామ నివాసైన వెన్నలరాజు వివాహం నిమిత్తం కళ్యాణమండపం బుకింగ్ కొరుకు పదివేలు రూపాయలు చెల్లించామన్నారు. కార్యదర్శిని రశీదు అడిగితే గ్రామసర్పంచ్ కలవమన్నారు.

సెక్ర్యటరీ చేయవల్సిన విదులు కోసం సర్పంచ్ ను కలవ మనడం ఎంత వరుకు సమంజసనం అని ప్రశ్నించారు.సెక్ర్యటరీ చేయవల్సిన పనులు సెక్ర్యటరీ చేయాలి తప్ప సర్పంచ్ మీద నెట్టడం అన్యాయమని అన్నారు. మండల స్థాయి అధికారులు దీనిపై స్పందించి విధి నిర్వహణలో విప్లవమైన సచివాలయ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని లోకిరెడ్డీ అభినాయుడు, వెన్నలరాజు, గోపి, కనకరాజు, కె.శ్రీను, వెన్నలతేజ, చుక్కశ్రావణ్ కుమార్ తదితరులు కోరారు.

# కార్తీక మాసం ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమం



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : సకల జీవకోటికి సుముదర మార్గం భక్తి మార్గమేనని భీమిలి నియోజకవర్గ టి డి పి ఇంచార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అన్నారు. భీమిలి ఎగువపేట గ్రామంలో వెలసిన శివాలయం గుడిలో గత నెల రోజులుగా కార్తీక మాసాన్ని పురస్క రించుకొని ఆలయ పూజారి ఏడిద వెంకట నరసింహ చారి (నాని పంతులు) ఆధ్వర్యంలో విశిష్ట పూజలు నిర్వహించారు. భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి కార్తీక మాసం ముగింపు సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు లు ప్రారంభించారు. అనంతరం రాజబాబు మాట్లాడుతూ భగవంతుడు మానవ సమాజానికి అందించే గొప్ప వరం భక్తి మార్గమని అన్నారు. ఆ భోళా శంకరుని ఆశీస్సులు అందరికి కలగాలని కోరారు..టి డి పి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ నెల రోజులపాటు నిద్రహారాలు మాని విశిష్ట పూజలు నిర్వహించి పరమేశ్వరుని దివ్యాశీస్సులు పొందిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెంటపల్లి యోగీశ్వరావు, కొక్కిరి అప్పన్న, అల్లిపిల్లి వేణు, వాసుపల్లి వంశీ, ప్రసాద్ స్వామి, వాసుపల్లి రేవతి తదితరులు పాల్గొన్నారు.

# ఎనీపీసీ సింహాద్రి 'ఎనర్జీ ఎఫిషియెంట్ ఇండియా' పై పోటీలు



పరవాడ (విజయభాను న్యూస్) : ఎన్టీపీసీ సింహాద్రిలో ఎనర్జీ ఎఫిషియెంట్ ఇండియా పై పెయింటింగ్ పోటీని నిర్వహిం చారు. పాఠశాల విద్యార్థులు సాదా కాన్వాస్‌పై పెయింటింగ్ వేసి తమ ప్రతిభను, సృజనాత్మకతను ప్రదర్శించారు. మంగళవారం ఇక్కడ బిఈఇ రాష్ట్ర స్థాయి పెయింటింగ్‌లో భాగంగా విశాఖపట్నంలో మంగళవారం పెయింటింగ్ పోటీ నిర్వహించారు అని ఎన్టీపీసీ పిఆర్వో మల్లయ్య తెలిపారు. ఇందులో విశాఖపట్నం నగరం మరియు సమీప జిల్లాల పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ముఖ్యంగా, విద్యుత్ మంత్రిత్వ శాఖ మరియు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ చొరవగా ఈ పోటీ నిర్వహించబడింది అన్నారు. మొదటి దశ తూర్పుగోదావరి జిల్లా రాజవొమ్మంగి జడ్పి పిహెచ్‌యస్ స్కూల్‌లో 01.12.2021న జరిగింది. ఇందులో 175 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు 'ఎనర్జీ ఎఫిషియెంట్ ఇండియా మరాయు క్లీనర్ ప్లాంట్' అనే టాపిక్ ఇవ్వబడింది, దానిపై వారు తమ భావాలను కాన్వాస్‌పై ఉత్సాహంగా చిత్రించారు.ఈ పోటీలకు నగరంలోని పలు పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. పోటీని రెండు విభాగాలుగా విభజించారు.ఏ వర్గంలో 5వ తరగతి నుండి 7వ తరగతి వరకు పాల్గొనేవారు, రెండవ వర్గంలో 8 నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు ఉన్నారు. పాల్గొనేవారు పోటీలో చురుకుగా పాల్గొని అద్భుతంగా ప్రదర్శించబడ్డారు. ఆశ్చర్యకరంగా, పాల్గొనేవారిలో ఉన్న ఉత్సాహం చూడదగినది.విద్యార్థులు తమ పెయింటింగ్స్‌లో చెట్లను కాపాడటం, పచ్చని భవనాలు, పచ్చని నగరాలు మరియు గ్లోబల్ వార్మింగ్ వంటి ఎనర్జీ టికి సంబంధించిన అనేక అంశాలను స్పృశించారు. పిల్లలు గ్రహానికి హాని కలిగించే ప్రమాదాలను అద్భుతంగా చిత్రీకరించారు మరియు రంగుల వైవిధ్యాల ద్వారా గ్రహం యొక్క విశిష్టతను ప్రదర్శించారు.చిన్న ఆర్టిస్టులు ఇలాంటి సమస్యలను సృజనాత్మకంగా ఎంత అద్భుతంగా చిత్రించారో చూడటం ఆశ్చర్యంగా ఉంది. పెయింటింగ్ షీట్‌పై ప్రదర్శించిన అవగాహనలతో పెయింటింగ్‌లో తమ ప్రతిభను మిళితం చేసినందున, ఈ పోటీ చిన్న చిత్రకారులకు మరియు ప్రేక్షకులకు కూడా విపరీతంగా ఉంది. ఇంకా, చిన్న కళాకారులు పచ్చని ప్రపంచం యొక్క ప్రత్యేకతను మరియు అందాలను ప్రదర్శించిన తీరు అభినందనీయం.ప్రతి గ్రూప్ (గ్రూప్ ఎ 5,6,7) మరియు గ్రూప్ బి (తరగతి 8, 9,10)లో రాష్ట్ర స్థాయి టాప్ 13 విజేతలకు 10.12.2021న విశాఖపట్నం జిల్లా ఎన్టీపీసి పరవాడలో బహుమతులు అందజేయబడతాయి. ఇంకా, పై పోటీలో రాష్ట్ర స్థాయి విజేతలు జాతీయ స్థాయి అవార్డుల పరిశీలన కోసం ఢిల్లీకి పంపబడతారు.రాష్ట్ర స్థాయి పెయింటింగ్ పోటీల చివరి దశ 07.12.201న సంయుక్త ఫంక్షన్ హాల్ ఎన్టీపిసి దీపాంజలినగర్, పర్వాడ-విశాఖపట్నంలోనిర్వహించబడుతుంది, ఇందులో విశాఖపట్నం మరియు సమీప జిల్లాల విద్యార్థులు పాల్గొనవచ్చు.పైన పేర్కొన్న కార్యక్రమం కోవిడ్ నిబంధనలను పాటించడం ద్వారా నిర్వహించబడింది, హాల్ సరిగ్గా శానిటైజ్ చేయబడింది, విద్యార్థులు మాస్కలతో పాల్గొన్నారు, సరైన శానిటైజర్లను కూడా ఏర్పాటు చేశారు మరియు సామాజిక దూరం నిర్వహించబడింది అని ఎన్టీపిసి పిఆర్వో మల్లయ్య తెలియజేశారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మికి, జిఎన్ఆర్ కు సన్మానం



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) (విజయభాను న్యూస్): పాస్టర్ ల సమస్యలు తీర్చేందుకు ప్రయత్నం చేయాలని గ్రామీణ పాస్టర్ లంతా నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ ఆదిలక్ష్మి కీ, ప్రముఖ



వైఎస్ఆర్సిపి నాయకులు జి ఎన్ ఆర్ కు ఘనంగా సన్మానం చేశారు.

మంగళవారం సాయం త్రం జరిగిన ఈ కార్యక్రమం లో సంఘ నాయకులు బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు. స్థానికంగా ఉంటూ అనేకులకు సేవలందిస్తూ ముఖ్యంగా నర్సీపట్నంలో మున్సిపల్ చైర్ పర్సన్ హోదాకు వన్నె తెస్తున్న అన్నా, చెల్లెలు ఇద్దరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# దుష్ప్రచారాలు నమ్మకండి

# ఓటిఎస్ ను సద్వినియోగం చేసుకోండి - మంత్రి అవంతి



ఆనందపురం/మధురవాడ (విజయభాను న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు కోరారు. మంగళవారం ఆనందపురం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు జగనన్న సంపూర్ణ గృహ పథకం ద్వారా రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటిఎస్ పద్ధతిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఇప్పటి వరకు ఏ ప్రభుత్వము అందించని విధంగా పేదలకు పక్క గృహాలపై పూర్ణ హక్కులు కల్పిస్తున్నామని, వారికి ఆర్థిక అవసరాల తో పాటు ఇతర



అవసరాల కోసం అమ్ముకునే స్వేచ్ఛను కల్పిస్తున్నామని అన్నారు, ప్రతిపక్ష నేతలు చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. దీనిపై ప్రజలందరికీ అవగాహన కల్పించే విధంగా అన్ని పంచాయితీలలో అలాగే కార్పొరేషన్ల పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులను సూచించారు, అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి అధికారులు, లబ్ధిదారుల తో కలిసి మంత్రి అవంతి పాలాభిషేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జేసీ కల్పన, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, ఆర్డిఓ పెంచల కిశోర్, హౌసింగ్ పి.డి.విశ్వేశ్వరరావు, ఏఈ లోకనాథం, ఇతర అధికారులు, సర్పంచులు, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెదకొనెల గ్రామంలో పశువైద్య శిబిరం

అనంతగిరి (విజయభాను న్యూస్) : మండలం, ఎన్ఆర్.పురం పంచాయితీలోని పెదకొనెల గ్రామంలో కాశీపట్నం పశువైద్యాధికారి డా.కె.భరత్ కుమార్ ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఇటీవల కాలంలో కొన్ని పశువులు మరణించినట్టు పీవోకి అందిన సమాచారం మేరకు స్థానిక పశువైద్యాధికారి పెదకొనెల గ్రామాన్ని పశువైద్యసిబ్బందితో సందర్శించి పశువులకు వైద్య పరీక్షలు చేశారు.కలుషితమైన నీటిని త్రాగుటద్వారా మేకలు మరణించినట్టు రైతులకు తెలిపారు.

పశువులనుండి వర్షాకాలంలో సీజనల్ గా వచ్చే వ్యాధుల గురించి రైతులకు అవగాహన కలిగించారు.గొర్రెలు మేకలకు మూడు నెలలకోసారి నట్టల నివారణ మందులు అందించడం ద్వారా కలుషిత నీరు,గడ్డి ద్వారా పుట్టలోకి చేరిన నట్టలను నివరించుకోవచ్చని మందులు రైతులందరికీ అందించారు. పశువుల పాకలు పరిశుభ్రంగా ఉంచు కోవాలి. కాలువలు, గుంతలలోని కలుషిత నీరు త్రాగకుండా చూసు కోవాలని రైతులకు వివరించారు. పశువలన్నింటికి గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు అనిల్ కుమార్,కృష్ణ,మహేష్,సాయి పాల్గొని పశువైద్యం అందించారు.

# యస్సీ షాపింగ్ కాంప్లెక్స్ ఆకస్మిక తనిఖీ

**- లక్షలలో షాపింగ్ కాంప్లెక్స్ అద్ధి బకాయిలు**
**- బకాయిలు వసూలు జాప్యంపై సిబ్బందిపై ఆగ్రహం..**
**- నెలవారి అద్ధి బకాయిలు వసూలుకు ప్రత్యేక ప్రణాళిక**





చీరాల (విజయభాను న్యూస్): నిరుపేద యస్సీల జీవనోపాధి కోసం మంజూరు చేసిన యస్సీ షాపింగ్ కాంప్లెక్స్ సముదాయాన్ని యస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ సిబ్బందితో సహా ఆకస్మిక తనిఖీ చేసారు. యస్సీ కార్పొరేషన్ నిదులు వెచ్చించి16 షాపులతో సముదాయన్ని నిర్మించి 1992లో నిరుపేద యస్సీల జీవనబృతి నిమిత్తం రూ 150/- అద్దెకు షాపులను మంజూరు చేయడం జరిగింది. అనంతరం 2008 సంవత్సరంలో రూ 500/- అద్దె పెంచి నాటి నుండి నేటి వరకు అదే బాడుగను యస్సీ కార్పోరేషన్ కొనసాగిస్తు వస్తుంది. చాలా సంధర్భాలలో యస్సీ షాపింగ్ సముదాయం వివాదాలకు నిలయంగా మరింది. యస్సీలకు కేటాయించిన దుఖాణాలలో ఇతర కులస్థులు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపణవతో పాటు దుఖాణాల వానర్స్ గా ప్రభుత్వ ఉద్యోగులు అక్రమంగా చెలామణి అవుతున్నారని దుమారం కూడా నడుస్తుంది. యస్సీ కార్పోరేషన్ కు చెందిన కోట్లాది రూపాయల స్థిరాస్థి దుఖాణ సముదాయాలు అన్యాక్రాంతం కాకుండా ఉండాలని యస్సీ నాయకులు గతంలో కార్పోరేషన్ అదికారులకు పలు ఫిర్యాదులు ఇచ్చిన సంధర్భాలు ఉన్నాయి. సంధర్భంగా ఈడి యస్సీ కార్పొరేషన్ విశ్వనాథ్ ఆకస్మిక తనిఖీ ప్రాధాన్యత సంతరించుకుంది. తనిఖీలో భాగంగా విశ్వనాథ్ వర్తక వ్యాపారులతో మాట్లాడి వివరాలు సేకరించారు. సుమారు 15 లక్షల రూపాయలు బకాయిలు ఉన్నట్లు తేల్చారు.

భారీస్థాయిలో బకాయిలు పెండింగ్ ఉండడంపై కార్పొరేషన్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేసిన ఈడి విశ్వనాథ్ షాపు వానర్స్ తక్షణమే బకాయిలు చెల్లించాలని కోరారు. త్వరలో దుఖాను దారులకు నోటిసులు జారీ చేసి వివరణ కోరతామని ఇక నుంచి నెలవారి అద్దే వసూలు విషయంలో జాప్యం జరుగుతే చర్యలు తప్పవని అన్నారు.

# లఘు చిత్రంకు షూటింగ్‌కు తరలించిన వైసీపీ నాయకులు



షూటింగ్‌కు బయలుదేరిన వైసీపీ నాయకులు

గొలుగొండ (విజయభాను న్యూస్) : నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను లఘు చిత్రం చిత్రీకరిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో జరుగు షూటింగ్‌లో పాల్గనడానికి గొలుగొండ మండల వైసిపి నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : తగరపువలస లో ఉన్న అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ఎపిఎస్ ఎస్ డిసి ఆధ్వర్యంలో పైథాన్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజి పై ఇంజినీరింగ్ మూడవ సంవత్సరంఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులకు వారం రోజుల వర్క్ షాప్ కోర్సు నిర్వహించినట్లు అవంతి కళాశాల ఇ.సి.ఇ విభాగం హెచ్.ఓ.డి శివభాస్కర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పైథాన్ కోర్సు యొక్క ప్రాముఖ్యత పై అవగాహన పెంచి, వారికి ఉద్యోగ అవకాశాలను మరింత పెంపొందించేందుకు గాను ఈ వర్క్ షాప్ ఎంత గానో దోహద పడుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎన్.వి గణేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని వర్క్ షాప్ కోర్సులను నిర్వహించివిద్యార్థులకు మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే తమ లక్ష్యమనీ తెలిపారు. కళాశాల డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత లక్ష్యాల దిశగా మార్గనిర్దేశం చేయడమే తమ ధ్యేయమనీ తెలిపారు.

# సమర సత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల సమావేశం



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ గ్రామం రామాలయంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల సమావేశం మంగళవారం జరిగింది. మండల కన్వీనర్ చిరికి అప్పారావు మాట్లాడుతూ సంస్థ పెట్టి ఆరు సంవత్సరాల పూర్తి అయ్యింది అని అన్నారు.ప్రతీ మారుమూల పూరి గుడిసెకి హిందూ ధర్మప్రచారం జరగాలని, ఆత్మీయ బంధువు ఇంటికి వెళ్ళాలని కోరారు. ఉపమండల కన్వీనర్ గొర్లి ఎరికినాయుడు మాట్లాడుతూ ఇంటింటా గ్రామం ధార్మిక జట్టు తో ఎక్కువ మందితో దేవాలయం కేంద్రంగా జరగాలని కోరుకుందాం అని చెప్పారు. దేవాలయం కేంద్రంగా సామూహిక హారతి గ్రామంలో అందరూను కలుపుకొని చేయాలని, డిసెంబర్ 14 గీతాజయంతి చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో...

పరవాడ ఉపమండల కన్వీనర్ వానపల్లి అప్పలరాజు, వడిసిల వెంకటరమణ, కట్టా ఆదినారాయణ, బొట్ట అప్పలనాయుడు, పరవాడ లోవరాజు, మంగి గణపతి మాతృమూర్తిలు పెందుర్తి సబ్ డివిజన్ ధర్మప్రచారక్ వెన్నల అప్పలనాయుడు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అధీప్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ పైల



పరవాడ (విజయభాను న్యూస్) : పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పెళ్ళిరోజు వేడుకులు అయన స్వగ్రహంలో మంగళవారం అంగరంఘ వైభవంగా జరిగాయి, దీంట్లో బాగంగా ఏమ్మేల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ శిరిష దంపతులును పరవాడ ఎంపిపి సెంట్రల్ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలి పారు. ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ ఇటు వంటి పెళ్ళిరోజు వేడుకులు మరిన్నీ జరుపు కోవాలాని అకాక్షిం చారు.. ఈ కార్యక్రమంలో పెందుర్తి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పైల జూనియర్ అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గిరి విజ్ఞాన సంబరాలు



గిరి విజ్ఞాన సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం చిట్టెంపాడు జిటిడబ్ల్యూఎ పాఠశాలలో మంగళవారం గిరి విజ్ఞాన సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేమాని నూకాలమ్మ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదుకోవాలని ఆకాక్షించారు. ఈ విధమైన సంబరాలు ఈ మారుమూల జరగడం గొప్పవిషమన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ పాఠశాల, డౌనూరు జిటిడబ్ల్యూఎ పాఠశాల, వివిధ ప్రాథమిక పాఠశాలల నుండి విద్యార్థులు హాజరై గణితం, సోషల్, సైన్స్‌కు సంబంధించిన పలు రకాల అంశాలపై నమూనాలు ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులలు ఎస్‌వి.రమణ, సీఆర్పీఎఫ్ శ్రీరామ్ పాల్గొన్నారు.

# వృద్ధులకు.. దుప్పట్లు, వస్త్రాలు, పండ్లు పంపిణీ..



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వన్టౌన్లో ఉన్న వివేకానంద సంస్థ గౌరవ సభ్యుడు ఎం.ఎస్.ఎన్.పాత్రుడు వృద్ధుల కోసం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. వివేకానంద అనాధ ఆశ్రమంలో.. ఆశ్రయం పొందుతున్న అనాధ వృద్ధులకు,స్థానిక నిరుపేద వృద్ధులకు.. దుప్పట్లు, నూతన వస్త్రాలు పండ్లు పంపిణీ చేశారు. పాత్రుడు తల్లిగారైన మాకెన బంగారమ్మ(95) జ్ఞాపకార్థం ఆయన ఈ సేవా కార్యక్రమాలు చేపట్టారు. వివేకానంద సంస్థ గౌరవ సభ్యుడిగా... అనేక ఏళ్లుగా పలు సేవా కార్యక్రమాలు ఆయన చేపడుతున్నారు.

# పండ్లు ఇచ్చి పరామర్శించిన ఎంపీపీ స్వర రాజేశ్వరి

**జగనన్న ప్రభుత్వంలో మహిళలపై దాడులు జరగడాన్ని ఖండిస్తున్నానని ప్రకటన**



విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం (విజయభాను న్యూస్) : మండ లంలోని ఓ ఎల్ పురం గ్రామానికి సంబంధించి దాడికి గురైన మహిళను నర్సీపట్నం ఎంపీపీ సుర్ల రాజేశ్వరి పండ్లు ఇచ్చి పరామర్శించారు. మంగళ వారం ఉదయం సర్పంచులను వెంట బెట్టుకొని ఆమె ఏరియా ఆసుపత్రికి వచ్చారు. మహిళలపై దాడిని తాము ఖండిస్తున్నామని అన్నారు. దోషులను రూరల్ పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారు అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలపై దాడులు తగదన్నారు.

ఆమె వెంట పలువురు సర్పంచులు ఎరకన్నపాలెం వైఎస్ సర్పంచ్ తదితరులు ఉన్నారు.

# కోర్టు ఆదేశాలతో ఇసుక వేలం

మధురవాడ (విజయభాను న్యూస్) : భీమునిపట్నం 16 వ ఎడిషనల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఆదేశాల మేరకు విశాఖ రూరల్ తాసిల్దార్ కార్యాలయ పరిధిలో అక్రమంగా తరలిస్తూ సీజ్ చేసిన సుమారు 7.39 టన్నుల ఇసుకను గురువారం తేదీ 9 12 2021 ఉదయం 10:30 గంటలకు కార్యాలయం ఆవరణలో వేలం వేస్తున్నట్లు విశాఖ రూరల్ తాసిల్దార్ రామారావు ప్రకటన ద్వారా తెలియజేశారు ఆసక్తి కలవారు నియమ నిబంధనలు అనుసరించి వేలంలో పాల్గొనవలసిందిగా తెలిపారు.

**పద్మ వివాహానికి చీర, తాళిబొట్టు, పసుపు, కుంకుమలు అందజేసిన**

# కందుల నాగరాజు, నళినీదేవి దంపతులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అల్లిపురం యెల్లపు వీధికి చెందిన పద్మ అనే వధువుకు కేవఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్, జివియంసి కార్పొరేటర్ కందుల నాగరాజు, నళినీదేవి దంపతులు మంగళవారం తాళిబొట్టు, చీర, పసుపుకుంకుమలు అందచేశారు. ఈ సందర్భంగా నాగరాజు దంపతులు మాట్లాడుతూ వార్డు పరిధిలో ఎంతోమంది వివాహానికి తాళిబొట్టు, పెళ్లిబట్టలు, పసుపు కుంకుమలు అందచేశా మన్నారు. రాను రాను ఇదో ఆచారంగా మారిపోయిందని ఆనందంగా చెప్పారు. వధువు పద్మ వైవాహిక జీవితం దేవదేవుని ఆశీస్సులతో ఆనందంగా సుఖసంతోషాలతో గడపాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మెక్ జయలక్ష్మి, కుమారి, దుర్గ, వరలక్ష్మి, విజయ తదితరులు పాల్గొని పద్మకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# అమాయక గిరిజనుల పై పోలీసుల దాడులు అక్రమ అరెస్టులు ఆపాలి..

**గిరిజన ప్రజాప్రతినిధులు స్పందించకపోతే కిడారి, సోముల కు పట్టిన గతి పడుతుందని హెచ్చరిస్తూ మావోయిస్టు ఈస్ట్ డివిజన్ కార్యదర్శి అరుణ పేరిట లేఖ విడుదల..**

పాడేరు (విజయభాను న్యూస్) : విశాఖ ఏజెన్సీలో అమాయక గిరిజనులను పోలీసులు అక్రమ కేసులు బనాయించి దాడులు చేస్తున్నారని ప్రజా పోరాటాన్ని ఎండగట్టే విధంగా పోలీస్ వ్యవస్థ వ్యవహరిస్తున్నారని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని ప్రజాప్రతినిధులను హెచ్చరించారు. .ప్రజాప్రతినిధులు స్పందించి గిరిజన ఆదివాసీలకు అండగా నిల వాలని లేనిపక్షంలో కిడారి సోముల కు పట్టిన గతి ప్రజా ప్రతినిధులకు పట్టక తప్పదని హెచ్చరించారు. గిరిజన గ్రామాలలో పోలీసులు దాడులు చేసి ఇన్ఫార్మర్ల నెపంతో అక్రమ అరెస్టులు చేస్తున్నారని గ్రామాలలో కుమింగ్ పేరుతో దాడులు చేస్తున్నారని ఆరోపించారు.

పార్టీ నుండి బయటకు వెళ్లిన లొంగిపోయిన మావోయిస్టులు పోలీసులకు ప్రజాప్రతినిధులకు సహకరిస్తూ పార్టీ రహస్యాలను అందిస్తూ పోరాట ద్రోహులు గా ఉన్నారని ప్రజలే వారికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు గిరిజనుల పక్షాన ఉండి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజా ప్రతి నిధులు, పోలీసులు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలని మావోయిస్టు ఈస్ట్ డివిజన్ కార్యదర్శి అరుణ పేరుతో ఆ లేఖలో పేర్కొన్నారు.

# బాల్య దశ నుండే క్యాన్సర్ వ్యాధులపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలి - సీఆర్పీఎఫ్, మెడికవర్ ల కార్యక్రమంలో వక్తలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రపంచంలో చాలా మంది బాలలు వివిధ రకాల క్యాన్సర్ వ్యాధుల వల్ల అవగాహన లేమి వల్లే ప్రాణాలు కోల్పోతున్నారని వక్తలు,వైద్యులు వెల్లడించారు. మంగళవారం పెద వాల్తేరు కె.డి.పి.ఎం.మునిసిపల్ హైస్కూల్ సమావేశ మందిరంలో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్)విశాఖ నగర శాఖ,ఎంవిపి.మెడికవర్ ఆసుపత్రులు సంయుక్త ఆధ్వర్యంలో బాలల్లో వచ్చే వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జివిఎంసి.స్టాఫ్ %ఌ% వర్కర్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ వి.వి.వామనరావు హాజరై సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడారు. బాలల హక్కుల పరిరక్షణకు సంక్షేమానికి కృషి చేస్తున్న సీఆర్పీఎఫ్ బాలలకు బహుళార్థక ప్రయోజనాలు కలిగేలా ఎన్నో కార్యక్రమాలు రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం నేతృత్వంలో నిత్యం రాష్ట్ర యావత్ చేపడుతుండడం హర్షణీయమని అన్నారు,అదే కోవలో నేడు క్యాన్సర్ వ్యాధులు పట్ల బాలల మనసుల్లో వివరణాత్మకంగా నాటుకుపోయేలా వివిధ రకాల క్యాన్సర్ వ్యాధి నిపుణులైన అనుభవజ్ఞులతో అవగాహనకు నాంది పలడం శుభ పరిణామం అన్నారు,విశాఖ నగరంలో మరిన్ని బాలల సంఘాలు ఇటువంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహణకు ముందుకొస్తే క్యాన్సర్ వ్యాధుల నిర్మూలనతో ఆరోగ్య సమాజం నిర్మించ వచ్చని సూచించారు. సీనియర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రవీంద్ర,సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ బి.లక్ష్మి కొండమ్మలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు,పిల్లల్లో అధిక శాతం రక్తం, మెదడు, సర్వికల్,ఊపిరి తిత్తులు,కిడ్నీ ఇతర అవయవాలకు సంభందించిన క్యాన్సర్ వ్యాధుల బారిన పడి ఎలా జీవితాలు కోల్పోతున్నారో వివిధ గణాంకాలతో కూడిన నిర్మాణాత్మకమైన వివరణలు అందించారు,వాతావరణంలో మార్పులు,కాలుష్య ప్రభావం,ఆహారపు అలవాట్లు,శరీరానికి కావలసిన శ్రమ లేక పోవడం వల్ల,జన్యు పరంగా ఏర్పడే క్యాన్సర్ వ్యాధులు పట్ల కనీస అవగాహన లేకపోవడం,వ్యాధులు సంక్రమించిన మొదటి దశలో నిర్మూలనకు అందుబాటులో ఉండే వివిధ రకాల మందులు,వేక్సిన్లు పై క్లుప్తంగా అవగాహన కల్గించారు,బహిర్గతం కాని వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులకు ప్రైవేట్,ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తి సాంకేతికతతో అందిస్తున్న ప్రత్యేకమైన వైద్యం,వ్యాధుల పురోగమనం, తిరోగమనంపై ప్రదర్శించిన స్లైడ్ షో పిల్లలను అబ్బుర పరిచింది.అనంతరం సీఆర్పీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం మాట్లాడుతూ వివిధ దశల్లో బాలలు విద్యార్థులు అనుభవిస్తున్న క్యాన్సర్ వ్యాధులు పై చిన్న తనం నుండే అవగాహన కల్గి ఉండాలన్న సదాశయంతో ఆలోచనాత్మక కార్యక్రమాలకు ప్రభుత్వ పాఠశాలలు నుండి అంకురార్పణ చేస్తున్నామని అన్నారు బాలలు వారి తల్లిదండ్రులు మొత్తం సమాజం దీనిని ఆచరణాత్మకంగా ఆదరిస్తుందన్న విశ్వాసంతో యావత్ రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి సదస్సులు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ సిబ్బందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపద్యాయిని ఎం.తిరుమల శ్రీదేవి,ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.శకుంతల,రాష్ట్ర కో.కన్వీనర్ పి.శేఖర్,ఫోరం సైకాలజీ విభాగం కన్వీనర్ డాక్టర్ కె.జగ్గారావు,నగర కన్వీనర్ కె.ఎల్లయ్య మేడికవర్ ఆసుపత్రి మార్కెటింగ్ సీనియర్ అసోసియేట్ డి.ఇంద్ర కల్పన ఆసుపత్రి సిబ్బంది నాగేంద్ర,వెంకటేష్,హరి మరియు నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్యాట్మెంటన్ క్లబ్ లో శిక్షణ క్యాంపు ప్రారంభం

## ముఖ్య అతిధిగా మాజీ ఎంపీపీ మాసవరపు హాజరు



పరవాడ ( విజయభాను న్యూస్) : ఆంధ్ర రాష్ట్రం శ్రీకాకుళం జిల్లా లో ఈ నెల డిసెంబర్ 10 వ తేది నుండి 12 వ తేది వరకు శ్రీకాకుళం జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న ఆరవ అంతరజిల్లాల సబ్ - జూనియర్ (అండర్ 16) టోర్నమెంట్ కు విశాఖ జిల్లా అండర్ 16 బాల్ బ్యాట్మెంటన్ టీమ్ కోసం గత నెల 21 వ తేది న యలమంచిలి లో జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన సెలక్షన్ క్యాంపు లో మన జిల్లా మొత్తం మీద వివిధ మండలాల నుంచి సుమారు ఒక 400 మంది ఆటగాళ్లు పాల్గొనగా అందులో 11 మంది ని జిల్లా సెలక్షన్ కమిటీ సెలెక్ట్ చేయడం జరిగింది. అందులో పరవాడ మండలం వాడచీపురుపల్లి లో గత 35 సంవత్సరాల నుండి నడపబడుచున్న ముత్యమాంబ బాల్ బ్యాట్మెంటన్ క్లబ్'' లో శిక్షణ పొందిన ముగ్గురు ఆటగాళ్లు, అచ్యుతాపురం మండలం నునపర్తి నుంచి ముగ్గురు, యలమంచిలి మండలం నుంచి ఇద్దరు, అర్జా పురం నుంచి ఇద్దరు, దేవరాపల్లి మండలం నుంచి ఒక్కరు చొప్పున మొత్తం 11 మంది ఎంపిక కాబడ్డారు. ఈ ఎంపిక కాబడిన జిల్లా అండర్ 16 టీమ్ ప్లేయర్స్ 11 మందికి పరవాడ మండలం వాడచీపురుపల్లి లో నడపబడుచున్న శ్రీ ముత్యమాంబ బాల్ బ్యాట్మెంటన్ క్లబ్ హెడ్ కోచ్ అయినటువంటి కూంద్రపు శంకర్రావు, కోచ్ లు గండి ఈశ్వరరావు, కొండ రాము ఆధ్వర్యంలో డిసెంబర్ 5 వ తేది నుంచి 9 వ తేది వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణా క్యాంపు ను ఆదివారం పరవాడ మాజీ ఎం.పి.పి మాసవరపు అప్పలనాయుడు ముఖ్య అతిధిగా విచ్చేసి శిక్షణ క్యాంపు ను ప్రారంభించారు. అలాగే నాయుడుపాలెం సర్పంచ్ కూంద్రపు సీతారామయ్య, నాయుడుపాలెం కూంద్రపు శ్రీను (ఆర్.ఐ), నాయుడు పాలెం మాజీ ఎంపి.టి.సి కూంద్రపు శ్రీరామమూర్తి, వాడచీపురుపల్లి వైసిపి కన్వీనర్ కూంద్రపు తాతాజీ,మాసవరపు సురేష్ ను శిక్షణా క్యాంపు ప్రారంభోత్సవానికి అతిధులుగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాసవరపు అప్పలనాయుడు తో పాటు సీతారామయ్య, శ్రీను, శ్రీరామమూర్తి, సురేష్, తాతాజీ లు ముందుగా జిల్లా టీమ్ కు ఎంపిక కాబడ్డ ఆటగాళ్ళను అభినందించి, ఈ అయిదు రోజులు బాగా కష్టపడి శిక్షణ పొంది ఈ నెల 21 న శ్రీకాకుళం లో జరగబోయే ఆరవ అంతరజిల్లాల ఛాంపియన్ షిప్ లో విజేత గా నిలిచి మన జిల్లాకు, అలాగే శ్రీ ముత్యమాంబ బాల్ బ్యాట్మెంటన్ క్లబ్ కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, ఆటగాళ్ళకు అల్ ది బెస్ట్ చెప్పారు. అలాగే శ్రీ ముత్యమాంబ క్లబ్ లో శిక్షణ పొందినటువంటి ఎంతో మంది ఇప్పుడు మంచి గవర్నమెంట్ ఉద్యోగాలల్లో స్థిరపడ్డారు అని అన్నారు. ఈ క్లబ్ ను ముందుండి నడుపుచున్న మేనేజ్మెంట్ అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ముత్యమాంబ బాల్ బ్యాట్మెంటన్ క్లబ్ అధ్యక్షులు కూంద్రపు సన్యాసినాయుడు (రిటైర్డ్ ఆర్మీ ), సెక్రటరి కొండ ముత్యాలు, ఆర్గనైజింగ్ కమిటీ సెక్రటరి కూంద్రపు అప్పారావు, క్లబ్ సభ్యులు కె. సీతారామయ్య, కె. తాతాజీ, గండి శ్రీను, క్లబ్ ప్లేయర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని సందర్శించిన జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ మంగళవారం 8వ జోన్ పెందుర్తిలోని 507 నంబర్ గల సచివాలయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించారు. మరియు కార్య దర్శులు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలన్నీ ప్రతి కార్యదర్శికి తెలిసి ఉండాలని, "వన్-టైం" సెటిల్మెంట్ పై కార్యదర్శులు అందరూ "లోన్" పొందిన గృహ యజమానులకు అవగాహన కల్పించాలని, ప్రజలు పెట్టుకున్న అర్జీలను సకాలంలో పూర్తి చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని ఆదేశించారు. సచివాలయంలో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ పక్రియ పరిశీలించి సచివాలయం పరిధిలో ఎంతమందికి వ్యాక్సిన్ వేశారు, ఎంతమందికి వేయాలని ఆరా తీశారు. అనంతరం కార్యదర్శుల హాజరు పట్టికను, మూమెంట్ రిజిస్టర్లను, డైరీలను పరిశీలించారు.



# ఎల్ఐసి లో వాటాల విక్రయానికి వ్యతిరేకంగా నిరసన



గాజువాక ( విజయభాను న్యూస్) : దేశ ఆర్థిక స్వావలంబన లోను,ప్రజల సొమ్ముకు భద్రత కల్పించడంలో గత 65 ఏళ్లుగా ఎంతో కీలక పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ రంగ భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్ఐసి)లో వాటాల విక్రయాన్ని ఏకపక్షంగా అమలుచేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ మేరకు గాజువాకలోని షిప్ యార్డ్ బ్రాంచి వద్ద మంగళవారం కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భెల్ యూనియన్ నేతలు కె విజయ్ కుమార్,జిటిపి ప్రకాష్ మాట్లాడుతూ దేశ విదేశీ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా విక్రయించేందుకు బీజేపీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆరోపించారు. ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు వై సుధీర్ కుమార్,ఎం వెంకటరావు,సిహెచ్ నాగరాజు,ఎస్ మోహన్ రావు,సీఐటీయూ నాయకులు ఎం రాంబాబు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడే వెంకన్న కళ్యాణోత్సవం

కాకినాడ (విజయభాను న్యూస్): స్థానిక డైరీఫారమ్ సమీపాన ఉన్న పళ్ళంరాజునగర్‌లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రవణా నక్షత్రం సందర్భంగా బుధవారం (8) సాయంత్రం 5.30 ని॥ నుండి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి కళ్యాణమహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు ఇందులో సీనియర్ జర్నలిస్టు పరశురామ్ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

# 10న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా




విశాఖపట్నం (విజయభాను న్యూస్): విశాఖ నగరం కంచరపాలెంలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 10న యువతకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారిణి (టెక్నికల్) కె.సుధ తెలిపారు. ప్లేస్‌మెంట్స్ స్కిల్స్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఐనాక్స్ మూవీస్, యాక్సెస్ బ్యాంకు, పేటీఎం, టెలీసేల్స్, మీ షో తదితర 6 కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. మొత్తం 470 ఖాళీలు భర్తీ చేయనున్నారని, టెన్త్, ఇంటర్, డిగ్రీ పాసైన వారు అన్ని ధ్రువపత్రాలతో ఆ రోజు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు. వివరాలకు నేషనల్ కెరీర్ సర్వీస్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

# ఈనెల 15లోపు స్త్రీనిధి - జగనన్నతోడు 2021-22 మూడవ విడత రుణాల మంజూరుకు

## బ్యాంకర్లు సిద్ధంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : డిశంబరు 15వ తేది లోపల స్త్రీనిధి - జగనన్నతోడు 2021-22 మూడవ విడత రుణాల మంజూరుకు బ్యాంకర్లు సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటి (డి.సి.సి) మరియు డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటి (డి.ఎల్.ఆర్.సి) త్రైమాసిక సమావేశాన్ని ఛైర్మన్ హెూదాలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్త్రీనిధి-జగనన్న తోడు ఎస్‌హెచ్‌జి సభ్యులకు రుణాల మంజూరు పై దృష్టి పెట్టాలన్నారు. లబ్దిదారుల వారిగా రుణం తీసుకొని తిరిగి ఎంత మొత్తం చెల్లించారు అన్న వివరాలను తెలియజేయాలన్నారు. అదే విధంగా జగనన్న తోడు మొదటి, రెండవ విడత రుణాల మంజూరు సక్రమంగా తిరిగి చెల్లించిన లబ్ధిదారులకు సున్నా వడ్డీకే పది వేల రుణ సౌకర్యం కల్గించాలన్నారు. డిఆర్‌డి ఎపిడి విశ్వేశ్వరావు మాట్లాడుతూ జగనన్న తోడు మూడవ విడతకు సంబందించి గ్రామీణ సెర్ప్ ద్వారా స్త్రీనిధి లబ్ధిదారులు 46,641 మంది, అర్బన్ మెప్మా ద్వారా 40,965 మంది మొత్తం 87,606 లక్ష్యంగా పెట్టడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి అవాస్ -ఎ.పి.టిడ్కో హౌసింగ్ కు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు గృహ రుణాలను బ్యాంకర్లు వేగవంతంగా మంజూరు చేయాలన్నారు. బ్యాంకులకు సంబందించి రూ 18,416/- లక్షలు లక్ష్యం కాగా రూ 1605/- లక్షలు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని ఇంకా సాధిం చాల్సిన అవసరం ఉందన్నారు. రైతు భరోసా కేంద్రాలలో బ్యాంకింగ్ బిజినెస్ కరస్పాండెన్స్ చేసేందుకు బిసిలను(బ్యాంకింగ్ కరస్పాండెంట్) లను ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించిన మత్స్యా, పశు సంవర్ధక రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేయాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి ఖరీప్, రబి లోరూ 5601/- కోట్లు లక్ష్యం కాగా రూ 4241/- కోట్లు సాధించడం జరిగిందని తెలిపారు. కౌలు రైతులకు క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డులు(సి.సి.ఆర్.సి) నిర్ణీత గడువులోగా అందజేయాలన్నారు. ఉద్యానశాఖకు సంబందించి రుణాలనుపెంచాలన్నారు. పండించిన ధాన్యాలను, ఉత్పత్తులను నిలవ చేయడానికి కోల్డు స్టోరేజ్ లను అవసరమైన ప్రాంతాలలో నిర్మించడానికి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సాహించాలన్నారు. ఎం .ఎస్.ఎం.ఇలకు మరియు విదేశీ విద్యకు సంబంధించి రుణాలను మంజూరు చేయడంలో ఇబ్బందులను పెట్టవద్దని బ్యాంకర్లకు ఆదేశించారు.

కేంద్రప్రభుత్వ పథకాలు పి.ఎం స్వానిధి, పి.ఎం ఇజిపి, పి.ఎం ముద్రా యోజన, నేత పనివారికి ముద్రా లోన్లు, స్టాండ్ అప్ ఇండియా తదితర ఎం.ఎస్.ఎం.ఇ పథకాలకు రుణాలను మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ మరియు నాబార్డు పథకాలను సంబందించి నిర్దేశించిన లక్ష్యాల మేరకు వ్యవసాయ రుణాలను అందజేయాలన్నారు. అనంతరం నాబార్డు పొటన్షియల్ క్రెడిట్ ప్లాన్ బుక్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం .వేణుగోపాల రెడ్డి, ఎల్.డి.ఎం.శ్రీనాద్ ప్రసాద్, డి.ఆర్.డి.ఎ. పి.డి విశ్వేశ్వరరావు, యు.సి.డి. పి.డి శ్రీనివాసరావు, డి.సి.సి.బి సి.ఇ.ఓ వర్మ, నాబార్డు డెవలప్ మెంట్ ఆఫీసరు శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ జెడి లీలావతి, మెప్మా పిడి, మత్స్య, పశుసంవర్ధక, ఉద్యాన శాఖల అధికారులు, బ్యాంకర్లు తదితరులు హాజరైయారు.

# పంచ వైష్ణవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు..

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మార్గశిర మాసోత్సవాలను పురస్కరించుకుని పంచవైష్ణవ క్షేత్ర దర్శిని పేరిట ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు ప్రజా రవాణా శాఖ(పీటీడీ)(పూర్వం ఆర్టీసీ) విశాఖ రీజియన్ యాజమాన్యం నిర్ణయించింది. ద్వారకా తిరుమల (వేంకటేశ్వరస్వామి), అంతర్వేది (లక్ష్మీ నరసింహస్వామి), అప్పన్న పల్లి(బాల బాలాజీ స్వామి), ర్యాలీ(జగన్మోహిని కేశవ స్వామి), అన్నవరం(వీరవెంకట సత్యనారాయణ స్వామి) ఆలయాలకు ప్రత్యేక సర్వీసులు నడిపేం దుకు ఏర్పాట్లు చేసింది. ఈ నెల 11, 18, 25, వచ్చే నెల 1 తేదీల్లో ఈ ప్రత్యేక సర్వీసులు ఆపరేట్ చేయనున్నట్టు పీటీడీ విశాఖ రీజియన్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ కణితి వెంకటరావు తెలిపారు. మార్గశిర మాసంలో వచ్చే ప్రతి శనివారం సాయంత్రం 5:00 గంటలకు ద్వారకా బస్‌స్టేషన్ నుంచి ఈ ప్రత్యేక సర్వీసులు బయలుదేరుతాయని, పంచ వైష్ణవ క్షేత్రాలను దర్శించుకుని మరునాటి రాత్రికి తిరిగి విశాఖ చేరుకుంటాయని పేర్కొన్నారు. సూపర్ లగ్జరీ సర్వీసులో ప్రయాణానికి పెద్దలకు రూ.1550, పిల్లలకు రూ.1350, అల్ట్రా డీలక్స్‌లో ప్రయాణానికి పెద్దలకు రూ.1450, పిల్లలకు రూ.1250 చార్జీగా నిర్ణయించినట్టు తెలిపారు.

ఇందుకు సంబంధించిన టికెట్లను ఆర్టీసీ ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చన్నారు. అదనపు వివరాల కోసం 9959225602, 7382914183, 9959221199 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.


# ఆలయ అభివృద్ధి కి ఎనలేని కృషి - అజయ్‌రెడ్డి



కాకినాడ (విజయభాను న్యూస్) శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆయల అభివృద్ధిలో కమిటీ మరియు భక్తులసహకారంతో విశేష కృషిచేసి సాగర తిరుమలగా ఆలయానికి మందల విక్రమ్ ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని అజయ్‌రెడ్డి కొనియాడారు. రోటరీ గోల్డెన్‌జూబ్లీ క్లబ్ సంయుక్త కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తు ఆధ్యాత్మికంగా ఆలయ అభివృద్ధిని చేపడుతూ విశేషమైన కృషిచేసిన విక్రమ్‌ను క్లబ్ అధ్యక్షులు అజయ్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక డైరీఫారమ్ సమీపాన ఉన్న పళ్ళంరాజునగర్‌లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వరసామి ఆలయం ఏర్పాటుచేసి కేవలం కొద్ది సంవత్సరా లలో ఆధ్యాత్మిక తత్వానికి మరియు ఆలయ సంపదను భక్తులకు అందించడంలో కమిటీ సభ్యులు చేస్తున్న కృషి సర్వదా ప్రశంశనీయమన్నారు. స్వామివారిని ప్రార్ధించిన ప్రతీ భక్తునికి విశేషమైన అనుగ్రహంతోపాటు వారి వారి కోరికలు నెరవేరుతు స్వామివారిపట్ల మరింత భక్తిత్వాన్ని పెంచుకుంటున్నారని మందల విక్రమ్ అన్నారు. ఆలయం ప్రారంభించినప్పటినుండి క్రమం తప్పకుండావిశేష పూజాదికార్యక్రమాలతోపాటు మాస ధర్మాలను ఆచరిస్తూ ప్రత్యేక పూజలుకూడా భక్తులసహకారంతో నిర్వహిస్తున్నామని వివరించారు. ముక్కోటి ఏకాదశి విశేషంగా దర్శన ఏర్పాట్లు భక్తులలో మరింత భక్తిభావాన్ని అభివృద్ది చేయడమేకాక హిందు ధర్మ ప్రచారానికి ఇతోధికంగా సేవ చేస్తున్నామని ఆలయ కమిటీ పూర్తిగా అంకిత భావంతో పనిచేస్తోందని వివరించారు. స్వామివారి దయతో ఆలయ అభివృద్ది చేస్తున్నామని ఇందులో భక్తుల యొక్క సహకారం ప్రధానంగా ప్రస్తావించ దగిన అంశంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి లంకసాయిబాబు, మల్లిడి అబ్బాయిరెడ్డి, ఆవాల మూర్తి దుర్గాప్రసాద్, పలువురు పాల్గొన్నారు.

# జూనియర్ జగన్ శివకు పలువురు శుభాకాంక్షలు

నాతవరం (విజయభాను న్యూస్) : వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి సేవాదళ్ అభిమాన సంఘం విశాఖజిల్లా అధ్యక్షులుగా నియమితులైన కండేల్లి శివ(జూనియన్ జగన్ శివ)కు ఆయన స్వగ్రామం నాతవరం మండలం మర్రిపాలెంలో పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, యూత్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం శివ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకి ఈ బాధ్యతలు అప్పగించినందుకు వైయస్.జగన్ మోహన్‌రెడ్డి సేవాదళ్ అభిమాన సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు టి.కృష్ణమూర్తిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తనపై పెట్టిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పని చేస్తామని హామీ ఇచ్చారు.



శివకు శుభాకాంక్షల తెలియజేస్తున్న దృశ్యం







# స్వరూపానందేంద్ర చొరవతో పదోన్నతులు



పెందుర్తి (విజయభాను న్యూస్) : దేవాదాయ శాఖలో విధులు నిర్వహిస్తున్న వేద పండితులకు పదోన్నతులు లభించాయి. రాష్ట్రవ్యాప్తంగా గ్రేడ్ -4 కింద పనిచేస్తున్న వేద పారాయణదారులను గ్రేడ్- 3గా గుర్తిస్తూ దేవాదాయ శాఖ కమీషనర్ హరి జవహర్‌లాల్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ మేరకు 43మంది వేద పండితులకు లబ్ధి చేకూరింది. వీరంతా రాష్ట్రంలోని పలు దేవస్థానాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. గ్రేడ్ పెంచుతూ జారీ అయిన ఉత్తర్వులు మంగళవారం ఆయా దేవస్థానాలకు చేరాయి. వేద పారాయణదారుల గ్రేడ్ పెంచాలని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి ఇటీవల దేవాదాయ శాఖకు సూచించారు. అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సిందిగా మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ కు తెలిపారు. స్వరూపానందేంద్ర స్వామి సూచనలతో దేవాదాయ శాఖ అధికారుల్లో కదలిక వచ్చింది. జీఓ విడుదలకు మార్గం సుగమమైంది. స్వామీజీ చొరవతో తమ గ్రేడ్ పెరిగినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ పదోన్నతి పొందిన వేద పండితులు విశాఖ శ్రీ శారదాపీఠానికి వచ్చి స్వామీజీకి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రేడ్ పెరగడం ద్వారా తమ జీవన ప్రమాణాలు మెరుగు పడబోతున్నాయని సంతోషం వ్యక్తం చేసారు. ఈ ఉత్తర్వుల ద్వారా జీతభత్యాలు పెరుగుతాయని వివరించారు. అన్నవరం దేవస్థానంలో వ్రత పురోహితుల కమీషన్ శాతాన్ని పెంచేందుకు సైతం స్వామీజీ కృషి చేసారని తెలిపారు.







VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com